

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

### ఆదోని నారాయణలో ఒలపియాడ్ కోర్సు ప్రారంభం

ఆదోని ఆదోని విద్యార్థులు ఒలపియాడ్ కోసం కర్నూల్,హైదరాబాద్ విజయవాడ వెళ్లే అవసరం లేదు అని ఇప్పుడు ఆదోని నారాయణ స్కూల్ లో 2021-22 అకడమిక్ సంవత్సరం లో ఒలపియాడ్ కోర్సు ప్రారంభిస్తున్నమని ప్రిన్సిపాల్ మహమ్మద్ జాఫర్ డివిజనల్ ఇంచార్జి నరేష్ ఆచారి అన్నారు.ఒలంపియాడ్ కోర్స్ వచ్చిన సందర్భంగా పాఠశాల లో కేక్ కటింగ్ చేశారు. నారాయణ కర్నూల్ పాఠశాలల విద్యాసంస్థలు మేనేజర్ రమేష్ కుమార్ ఆర్ ఐ వేణుగోపాల్ పిలుపుమేరకు ఆదోని విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్య అందించాలని అందుకు ఓకేమార్గం ఒలపియాడ్ కోర్స్ అని రమేష్ కుమార్ అన్నారు. ఈకోర్సు గాను సీనియర్ ఉపాధ్యాయులను నియమిస్తున్నారని కావున ఆదోని విద్యార్థులు ,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో కొర్ -టీమ్ రాఘవేంద్ర,శివజ్యోతి, విజయలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి ఆదివారం 06 జూన్ 2021 సంపుటి : 02 సంచిక :320 పేజీలు : 4 వెల : రూ 3-00

# ఆనందయ్య మందుతో రూ.120 కోట్లకు స్కెచ్: సోమిరెడ్డి



ఆనందయ్య మందు పంపిణీకి పర్మిషన్ ఇవ్వమని కోర్టుకి వెళ్తే ప్రభుత్వ లాయర్ అడ్డుకున్నారన్నారు.కోటి మందికి ఆన్‌లైన్‌లో మందు అమ్మి రూ.120 కోట్లు సొమ్ము చేసుకునేందుకు కాకాణి కుటిల ప్రయత్నం చేశారని ఆరోపించారు. నకిలీ సైట్ క్రియేట్ చేసిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆనందయ్య మందుకు ఫ్యాను గుర్తు పెట్టడం ముఖ్యమంత్రిని దిగజార్చడమే అని వ్యాఖ్యానించారు.

నెల్లూరు: కృష్ణపట్నం ఆనందయ్య మందు చరిత్రాత్మక ఘటన అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆనందయ్య మందు పేరుతో సొమ్ము చేసుకోవాలని ఎమ్మెల్యే కాకాణి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మే 21 నుండి ఆనందయ్య మందును క్యాష్ చేసుకోవాలన్న కుట్రలు ప్రారంభమయ్యాయని తెలిపారు. శ్రేషిత టెక్నాలజీ వద్ద సైట్‌కొని ఇంటర్నెట్‌లో హోస్ట్ చేసి వెంటనే డిలీట్ చేసినట్లు చెప్పారు. శ్రేషిత కంపెనీలో డైరెక్టర్లు వైసీపీ నాయకులని అన్నారు. సైట్‌లో రూ.15 పెట్టి ప్రజలకు అందుబాటులోకి వచ్చేసరికి రూ.167 చేశారని మండిపడ్డారు. ఆనందయ్య ఆవేశంతో వెనక్కి తీసుకున్నారని..ఆనందయ్య కుమారుడు సెల్ఫీ వీడియోతో ఎమ్మెల్యే కాకాణి కంగుతిన్నారని అన్నారు. ఇంకా ఆనందయ్యకి స్వేచ్ఛ రాలేదని తెలిపారు. తెలంగాణ నుండి సన్మానించడానికి యాదవ సంగం వాళ్ళు వస్తే పోలీసులతో తరిమిచ్చారని మండి పడ్డారు.

# 7న ఢిల్లీకి జగన్?..

## అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖ రాయడంతో టూర్‌కు ప్రాధాన్యత

అమరావతి: ఈ నెల 7న సీఎం జగన్ ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని సీఎం క్యాంప్ అధికారులు చెబుతున్నారు. పోలవరం ప్రాజెక్ట్, విభజన సమస్యలు, వ్యాక్సిన్‌పై కేంద్ర మంత్రుల్ని జగన్ కలిసే అవకాశం ఉంది. అన్ని రాష్ట్రాల సీఎంలకు జగన్ లేఖ రాయడంతో ఢిల్లీ టూర్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. వ్యాక్సిన్ విషయంలో గ్లోబల్ టెండర్లపై సీఎం జగన్ అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖ రాశారు. ఏపీ సహా 9 రాష్ట్రాలు వ్యాక్సిన్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచినా.. ఒక్క బిడ్ కూడా రాలేదని పేర్కొన్నారు.'గ్లోబల్ టెండర్లు' పేరిట హడావుడి చేసి, చివరికి ఎలాంటి స్పందనా రాని నేపథ్యంలో జగన్ లేఖలు రాశారు. 'నా అనుభవంతో చెబుతున్నాను. వ్యాక్సిన్ విషయంలో రాష్ట్రాలుగా మనం ఏమీ చెయ్యలేం. చాలా సవాళ్లు ఉన్నాయి. విషయం కేంద్రానికే వదిలేద్దాం' అని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు. పలురాష్ట్రాల సీఎంలకు లేఖలు



రాసినప్పటికీ... కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు రాసిన లేఖ మాత్రం బయటికి వచ్చింది.

# సహజవనరులే మన సంపద: సీఎం జగన్




అమరావతి: ప్రకృతి దేవుడు మనకు అందించిన గొప్ప వరం.. సహజవనరులే మన సంపద అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీఎం జగన్ ట్వీట్ చేశారు.''ప్రకృతి.. దేవుడు మనకు అందించిన గొప్పవరం. సహజవనరులే మన సంపద. మొక్కలు పెంచి కాలుష్యాన్ని నియంత్రిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ.. పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుకోవాలి.భావితరాలకు పచ్చని భూమిని పదిలంగా అందించాలి.. ఇది మనందరి బాధ్యత"అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

# దేశంలో తగ్గుతున్న కరోనా..

## 24 గంటల్లో 1.20లక్షల కేసులు

న్యూఢిల్లీ : దేశంలో కరోనా మహమ్మారి తీవ్రత తగ్గుతున్నది. కొత్తగా 1.20లక్షల కేసులు నమోదవగా.. రోజువారీ కొవిడ్ కేసులు 58 రోజుల కనిష్ఠానికి చేరుకున్నాయి. వరుసగా తొమ్మిదో రోజు రెండు లక్షల కన్నా తక్కువగా కరోనా కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో 1,20,529 పాజిటివ్ కేసులు రికార్డయ్యాయని కేంద్ర కుటుంబ ఆరోగ్యమంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. తాజాగా 1,97,894 మంది బాధితులు కోలుకున్నారు. నిన్న మొన్నటి వరకు కాస్త తగ్గిన కరోనా మరణాలు మరోసారి మూడువేలు దాటాయి. తాజాగా మరో 3,380 మంది వైరస్ బారినపడి మృతి చెందారు. కొత్తగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం 2,86,94,879కు చేరాయి. ఇందులో



2,67,95,549 మంది బాధితులు కోలుకున్నారు. ఇప్పటి వరకు 3,44,082 మంది వైరస్ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో 15,55,248 యాక్టివ్ కేసులున్నాయని పేర్కొంది. జాతీయ రికవరీ రేటు 93.38శాతానికి చేరుకుందని ఆరోగ్యమంత్రిత్వశాఖ పేర్కొంది. వీక్లీ పాజిటివిటీ రేటు ప్రస్తుతం 6.89శాతానికి పడిపోయిందని, రోజువారీ పాజిటివిటీ రేటు 5.78శాతానికి పడిపోయిందని, వరుసగా 12 రోజుల్లో పది శాతానికి కన్నా తక్కువగానే నమోదైందని చెప్పారు. మరో వైపు దేశంలో 36.1 కోట్లకుపైగా పరీక్షలు చేసినట్లు తెలిపింది. టీకా డ్రైవ్‌లో భాగంగా ఇప్పటి వరకు 22,78,60,317 డోసులు వేసినట్లు ఆరోగ్యశాఖ వివరించింది.

# వెంకయ్య ఖాతాకు బ్లూటిక్ రీస్టోర్ చేసిన ట్విటర్

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అకౌంట్‌కు బ్లూటిక్ రీస్టోర్ చేసింది ట్విటర్. దానిని తొలగించిన గంటల వ్యవధిలోనే ఈ మైక్రోబ్లాగింగ్ సంస్థ రీస్టోర్ చేయడం గమనార్హం. గతేడాది జులై నుంచి ఈ అకౌంట్ ఇన్‌యాక్టివ్‌గా ఉందంటూ శనివారం ఉదయం వెరిఫైడ్ అకౌంట్‌ను సూచించే బ్లూటిక్‌ను ట్విటర్ తొలగించింది. అయితే దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ట్విటర్ దిగి వచ్చింది. ఈ మధ్య తన అధికారిక ఖాతాను ఆయన ఎక్కువగా వినియోగిస్తుండటంతో వ్యక్తిగత ఖాతా ఇన్‌యాక్టివ్‌గా ఉన్నదని ఉపరాష్ట్రపతి కార్యాలయం తెలిపింది.వెంకయ్యనాయుడు ట్విటర్ అకౌంట్‌కు బ్లూటిక్ తీసేయడాన్ని కొందరు ట్విటరర్లు ప్రశ్నించారు. ఎన్నో ఖాతాలు ఏడాదికిపైగా ఇన్‌యాక్టివ్‌గా ఉన్నా.. వాటికి బ్లూటిక్ కొనసాగడాన్ని గుర్తు చేశారు. అటు బీజేపీ నేత సురేశ్ నకువా కూడా దీనిపై విమర్శలు గుప్పించారు. ఇది భారత రాజ్యాంగంపై జరిగిన దాడి అని ఆయన అనడం విశేషం.



# విమర్శలు చేయడమే పనిగా పెట్టుకోవద్దు: టీటీడీ ఈవో

## ఆంజనేయస్వామి జన్మస్థలం అంజనాద్రినే
## గోవిందానంద స్వామి వాదనలో వాస్తవాలు లేవు
## టీటీడీ ఈవో జవహర్‌రెడ్డి

తిరుపతి: ఆంజనేయస్వామి జన్మస్థలం అంజనాద్రినే అని.. టీటీడీ అన్ని పరిశోధించే ఈ ప్రకటన చేసిందని టీటీడీ ఈవో జవహర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గోవిందానంద స్వామి ఏదేదో మాట్లాడుతున్నారని.. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారన్నారు. పురాణాలను కూడా ఆయన విశ్వసించడం లేదన్నారు. సరైన ఆధారాలుంటే ఎవరైనా తీసుకురావొచ్చని.. అంతేకాని విమర్శలు చేయడమే పనిగా పెట్టుకోవద్దని టీటీడీ ఈవో జవహర్‌రెడ్డి హితవు పలికారు.కాగా, శేషాచలం కొండల్లోని అంజనాద్రియే ఆంజనేయుడి జన్మస్థానమని టీటీడీ పండితుల కమిటీ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని గత నెల 21న శ్రీరామనవమి రోజున తిరుమలలో ఆంజనేయుడి జన్మస్థానంపై పరిశోధన చేసిన కమిటీ ప్రకటించింది. దీనిపై ఎవరికైనా అభ్యంతరాలుంటే చెప్పాలని కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన జాతీయ సంస్కృత



వర్సిటీ వీసీ ప్రొఫెసర్ మురళీధర శర్మ కోరారు.ఈ నేపథ్యంలో కర్ణాటకలోని హనుమద్ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వ్యవస్థాపకుడు గోవిందానంద సరస్వతి స్వామి హనుమంతుడి జన్మస్థాన ప్రకటనపై తనకున్న అభ్యంతరాలతో టీటీడీకి ఓ లేఖ రాశారు. ఆంజనేయుడి జన్మస్థలంపై చర్చాగోష్ఠి నిర్వహించాలని కోరారు. గత నెల జాతీయ సంస్కృత వర్సిటీలో ఆంజనేయుడి జన్మస్థానం అంశంపై చర్చ జరిగిన సంగతి విదితమే.

# పేదవారంటే వైసీపీ ప్రభుత్వానికి చులకన : బుద్దా వెంకన్న

విజయవాడ: జగనన్న కాలనీల పేరుతో ఇళ్లు నిర్మిస్తాం అన్నారని...ఇప్పుడు మాట తప్పి ప్రజలే కట్టించుకోవాలి అంటున్నారని టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే లక్షా యనభై వేలకు ఇల్లు నిర్మాణం సాధ్యమా...దీనిపై సీఎం, మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ మాటలకు, చేతలకు పొంతన ఉండదని తెలిపోయిందన్నారు. పేదవారంటే వైసీపీ ప్రభుత్వానికి చులకన అయిపోయిందని విమర్శించారు. చంద్రబాబు తొంభై శాతం పూర్తి చేసిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. పది శాతం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేక పోయారని ఆయన మండిపడ్డారు. డబ్బులు కట్టిన ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే స్థలాలు అయితే కమిషన్లు దోచుకోవచ్చని కొత్త పథకం పేరుతో హడావుడి చేశారన్నారు. జగనన్న కాలనీల నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడం లేదని..జగన్ పాలనపై ఎవరికీ నమ్మకం లేకె వెనుకడుగు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్ పబ్లిసిటీలోనే పనులు... క్షేత్ర స్థాయిలో ఎక్కడా కనిపించవన్నారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు అధికార మదంతో మాట్లాడుతుంటే... జగన్ ఎందుకు కంట్రోల్ చేయడం లేదని నిలదీశారు."జగనన్న కాలనీల పేరుతో మీరు, మీ మంత్రులు జేబులు నింపుకుంటున్నారు.. పేద వాళ్ల మీద మాత్రం భారాలు మోపుతున్నారు" అని విమర్శించారు. ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. కరోనా నియంత్రణలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పేరుకే ఆరోగ్య శ్రీ... పేదలకు కనీసం బెడ్ దొరకడం లేదన్నారు. చంద్రబాబు పర్యటనకు అనుమతి ఇవ్వరని... జూమ్ మీటింగ్ పెడితే విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. "మీరు ప్రజలకు ఏమీ చేయరు... చేద్దామంటే... మమ్మలను అడ్డుకుంటారు" అని మండిపడ్డారు.పేదలు ఇళ్లు కట్టుకునేందుకు ఏడు లక్షల రూపాయలు ఇవ్వాలి..లేదా కాంట్రాక్టర్లకు కాలనీల నిర్మాణ బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు హయాంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రజలకు ఇవ్వాలన్నారు. అన్ని విధాలా ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందని బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# జాతీయరహదారిపైనున్న బావిలోకి పడిపోయిన యువకుడు

## చిమ్మ చీకట్లో రెండు గంటపాటు నరక యాతన
## తాళ్ల సహాయంతో పైకి లాగిన ఏఎస్ఐ, యువకులు

రాజమండ్రి ఆలమూరు మండలం జొన్నడ పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయరహదరిపై డివైడర్ మధ్య నూతులో ప్రమాదవశాత్తు పడిపోయిన యువకున్ని స్థానిక యువకుల సహకారంతో పైకి లాగి రక్షించిన ఏఎస్ఐ ...వివరాల్లోకి వెళితే అంగర గ్రామానికి చెందిన శిరుగుశెట్టి సతీష్ కిరాణా వ్యాపారి.శుక్రవారం సాయంత్రం తన మారుతి వెన్ లో రాజమండ్రి కరిదుకి బయలుదేరాడు. ఈ క్రమంలో జొన్నడ జహదారిపైకి వచ్చేసరికి బహిర్భుమికి వెళ్లేందు వెన్ పక్కకు అపి డివైడర్ దాటుతుండగా నూతిలో పడిపోయాడు.ఈ నూతులను డివైడర్ మధ్య ప్రధాన కాలువ నీరు జొన్నడ పిల్ల కలులోకి వెళ్లేందుకు తూములు ఏర్పాటు చేశారు.అందులోని చెత్తను తొలగించేందుకు అనువుగా మూడు నూతులను ఏర్పాటు చేశారు. ఇవి సుమారు 15నుండి 20వై అడుగుల లోతు ఉన్నాయి.ఇది గమనించని యువకుడు ఒక్కసారిగా నూతిలో పడిపోయాడు. రెండు గంటలపాటు కేకలు వెయ్యగా అటుగా వెళ్తున్న స్థానిక యువకుడు బూగ్రి గమనించి పోలీస్ వారికి సమాచారం అందించాడు. దింతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న ఏ యస్ ఐ సూర్యచంద్ర తక్షణమే స్పందించి స్థానిక యువకులతో తాళ్ల సహాయంతో పైకి లాగి కుటుంబీకులకు సమాచారం అందించారు.

# టెన్త్ పరీక్షలు రద్దు చేయం: మంత్రి సురేష్



తూర్పుగోదావరి: టెన్త్ పరీక్షలు రద్దు చేసే ప్రసక్తే లేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పరిస్థితులు అనుకూలిస్తే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. టెన్త్ పరీక్షలు రద్దు చేయాలనే ప్రతిపక్ష పార్టీల డిమాండ్ సరికాదన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలకు టెన్త్ ప్రామాణికమని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు.

# గంగవరం పోర్టులోని వాటాను..

## విక్రయించాలని ప్రభుత్వాన్ని కోరిన అదానీ గ్రూప్

అమరావతి: గంగవరం పోర్టులోని ప్రభుత్వ పెట్టుబడులను తమకు విక్రయించాలని ఏపీ ప్రభుత్వాన్ని అదానీ గ్రూప్ కోరింది. సాధ్యాసాధ్యాల పరిశీలనకు ఉన్నతాధికారులతో ప్రభుత్వ కమిటీ వేసింది. సీసీఎల్ఏ నీరబ్ కుమార్ ప్రసాద్ నేతృత్వంలో ఆరుగురితో కమిటీ ఏర్పాటు చేశారు. గంగవరం పోర్టులో ఏపీ ప్రభుత్వానికి 10.40 శాతం మేర వాటాలున్నాయి. ఒక్కో షేర్ ధర రూ. 120 చొప్పున అమ్మితే.. ఏపీ ప్రభుత్వానికి రూ. 645.1 కోట్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే గంగవరం పోర్టులో 58.10, 31.50 శాతం వాటాలను అదానీ గ్రూపుకు డీవీఎస్ రాజు, విండీ లేక్ సైడ్ అమ్మేశారు. గంగవరం పోర్టు ఆదానీ గ్రూపు దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే పోర్టులోని మోజార్టీ వాటాలను కొనుగోలు చేసినట్లు ఇటీవల ఆదానీ గ్రూప్ ప్రకటించిన విషయం తెలిసిందే. పశ్చిమ తీరప్రాంత కంపెనీగానే పరిమితం కాకుండా.. దేశ వ్యాప్త కార్గో యుటిలిటీ కంపెనీగా ఎదగాలని అదానీ పోర్ట్సు లక్ష్యంగా పెట్టుకుంది.

# సంపాదకీయం

ఆదివారం 06 జూన్ 2021

## శైలజకు మొండిచేయి ...అల్లుడికి మంత్రిపదవి

ఇటీవల జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికలు, పినరయి విజయన్ మంత్రివర్గ కూర్పు జాతీయస్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించాయి. నాలుగున్నర దశాబ్దాల చరిత్రను తిరగరాస్తూ అధికార పార్టీ రెండోసారి గెలవడం మొదటి ప్రధాన అంశం. ఇంతవరకు కేరళలో ఏ ముఖ్యమంత్రి సాధించని విజయాన్ని నమోదు చేసిన పినరయి విజయన్ సహజంగానే హీరో అయ్యారు. దేశవ్యాప్తంగా వామపక్షాల ప్రభ మసకబారుతున్న తరుణంలో పార్టీని నిలబెట్టడం ద్వారా పార్టీలో తిరుగులేని నేత అయ్యారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ మంత్రివర్గ కూర్పులో మాత్రం విజయన్ విమర్శల పాలయ్యారన్నది చేదు నిజం. ముందుగా పాత మంత్రివర్గంలోని ఒక్కరికీ చోటు కల్పించకపోవడం ద్వారా నయా నియంతను తలపించారు. ఎనిమిదో దశకంలో నాటి ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కేబినెట్ రహస్యాలు లీకవుతున్నాయంటూ ఒక్క కలం పోటు మొత్తం మంత్రివర్గాన్ని రద్దు చేశారు. ఆ తరవాత 1989లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తెలు?గదేశం పార్టీ ఘోరంగా ఓడిపోయిన సంగతి ఇక్కడ గమనార్హం. చట్టసభకు తొలిసారి ఎన్నికైన తన అల్లుడు మహమ్మద్ రియాజ్ కు పినరయి విజయన్ మంత్రివర్గంలో చోటు కల్పించడం రాజకీయవర్గాల్లో ఆశ్చర్యాన్ని కలిగించింది. గత ఏడాదే తన కుమార్తె సౌమ్యను రియాజ్ కు ఇచ్చి వివాహం చేశారు. ఈ అంశంపై పార్టీలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ క్రమశిక్షణకు భయపడి పైకి ఎవరూ నోరు విప్పడం లేదు. అన్నింటికీ మించి మూడో అంశం కీలకమైనది మాజీ ఆరోగ్యమంత్రి 64 సంవత్సరాల శైలజకు మంత్రివర్గంలో మొండి చేయి చూపడం. ఈ విషయం లో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పినరయి విజయన్ ని తప్పుపట్టారు. 2019 చివర్లో రాష్ట్రంలో వెలుగుచూసిన కొవిడ్ ను ఎదుర్కోవడంలో ఆరోగ్యమంత్రిగా శైలజ పనితీరు అందరినీ ఆకట్టుకుంది. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆమె సేవలను, నిబద్ధతను, చిత్తశుద్ధిని ప్రశంసించారు. ఈ విషయంలో శైలజ నిర్వహించిన పాత్రను కేంద్ర పెద్దలు సైతం అభినందించారు. అంతేకాక ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా శైలజను అభినందించాయి. ఒక్క కొవిడ్ నే కాకుండా 2018లో నిఫా వైరస్ ను , తరవాత రోజుల్లో రాష్ట్రాన్ని చుట్టుముట్టిన వరదలను ఎదుర్కోవడంతో శైలజ చూపిన చొరవ అందరి మన్ననలు అందుకుంది. ఒకదశలో ముఖ్యమంత్రికి బదులు ఆమె పేరే రాష్ట్రంలో మార్మోగిపోయింది.

ఈ నేపథ్యంలో శైలజకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడమన్న ప్రశ్నే ఉత్పన్నం కాదు. అంతేకాక మరింత కీలకమైన శాఖను ఆమెకు కట్టబెడతారన్న ప్రచారం జరిగింది. చివరకు ఆమె పార్టీ విప్ పదవి కట్టబెట్టడంతో రాజకీయ, సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వెల్లువెత్తాయి. కొంతమంది నెటిజన్లు సీఎం పినరయి విజయన్ నిర్ణయంపై కత్తులు నూరారు. సంప్రదాయ పార్టీల్లాగా వామపక్ష పార్టీలు మారాయన్న విమర్శలు వివిధ వర్గాల నుంచి వ్యక్తమయ్యాయి. ఇక్కడా కష్టపడేవారికీ, నిజాయతీగా పనిచేసే వారికి చోటు లేదన్న విమర్శలు వినిపించాయి. ఆరోగ్యమంత్రిగా అమితమైన నిబద్ధతతో పనిచేసిన శైలజకు మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కన్నూరు జిల్లాలోని మన్ననూరు నియోజకవర్గం నుంచి పోటీచేసిన ఆమె అరవై వేలకు పైగా మెజార్టీతో విజయఢంకా మోగించారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించిన వారిలో శైలజ మొదటి స్థానంలో నిలిచారు. సీఎం పినరయిపినరయి విజయన్ కి కూడా అంత మెజార్టీ రాలేదు. కొత్తవారికి అవకాశం కల్పించాలన్న విధాన నిర్ణయంలో భాగంగానే శైలజకు మంత్రి పదవి ఇవ్వలేదన్న పార్టీ వాదనలో ఎంతమాత్రం హేతుబద్ధత లేదు. ఆమె సేవలను పార్టీకి ఉపయోగించుకోవాలన్న ఉద్దేశంతోనే విప్ పదవి అప్పగించామన్న సీపీఎం పెద్దల అభిప్రాయంతో చాలామంది ఏకీభవించడం లేదు. పార్టీ నిర్ణయాన్ని శైలజ సైతం సమర్థించడం విశేషం. క్రమశిక్షణను కఠినంగా అమలు చేసే పార్టీలో ఇలాంటి ప్రకటనలు రావడం సహజం.

# క్యాంపు కార్యాలయంతో పనులు

విశాఖపట్టణం, జూన్ 5, (న్యూస్ పల్స్)మూడు రాజధానులపై వెనక్కి తగ్గేది లేదని , తొందరలోనే ఆ కల సాకారం కాబోతోందని వైసీపీ అగ్రనేత విజయసాయిరెడ్డి మరోసారి స్పష్టం చేశారు. గడచిన ఆరేడు నెలలుగా ఈ వ్యవహారం దాదాపు అటకెక్కేసినట్లే కనిపించింది. అమరావతి డెవలప్ మెంట్ అథారిటీపైన ముఖ్యమంత్రి సమీక్షలు సైతంనిర్వహించారు. పెండింగు పనులు పూర్తిచేయమని అధికారులకు ఆదేశించారు.దీంతో తరలింపును తాత్కాలికంగా పక్కనపెట్టారేమోననే ఆశలు రాజధాని ప్రాంత రైతుల్లో చిగురించాయి. వారు ఆందోళనలు చేపట్టి అయిదు వందల రోజులు దాటాయి. న్యాయస్థానాల్లో మూడు రాజధానుల బిల్లు, సీఆర్డీఏ చట్టం రద్దు పై కేసులు నడుస్తున్నాయి.వాటన్నిటినీ పక్కనపెట్టి మరోసారి రాజధానుల తరలింపుపై వ్యాఖ్యలు చేయడం ఆసక్తిదాయకమే. కేవలం విజయసాయిరెడ్డిమాత్రమే ప్రకటన చేసి ఊరుకోలేదు. ఆయనకు మద్దతుగా ప్రభుత్వంలోని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ సైతం విశాఖ కార్యనిర్వాహక రాజధాని విషయంలో చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. దీనిపై రాజకీయ వర్గాల్లో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మూడు రాజధానుల అంశం హైకోర్టు పరిధిలో ఉండగా నాయకులు ఏవిధంగా ప్రకటన చేస్తారనేది ఒక ప్రశ్న. ముఖ్యమంత్రి ఎక్కడి నుంచైనా పనిచేయవచ్చు కాబట్టి ఆయన విశాఖలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి పాలన సాగించవచ్చునేది వైసీపీ వాదన.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఆరునెలల్లోనే మూడు రాజధానుల తేనెతుట్టను కదిలించారు. ఈ విషయంలో వైసీపీ చాలా జాగ్రత్తగా ఆచితూచి నిర్ణయం తీసుకున్నట్లుగానే చెప్పాలి. అమరావతి నుంచి సచివాలయం తరలిస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందేమోనని తొలుత సందేహించారు. అయితే కేవలం 29 గ్రామాల ప్రజలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా రాజధాని సెంటిమెంటు లేదని ప్రభుత్వం ముందుగా ఒక అంచనాకు వచ్చింది. అందుకే మూడు ప్రాంతాల ప్రజలను సంతృప్తి పరిచే విధంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తాంధ్రలోని అమరావతికి రాజధానిని విభజిస్తున్నట్లుగా ప్రకటించింది. హైకోర్టులో కేసుల సంగతి ఎలా ఉన్నప్పటికీ ప్రజల్లో తటస్థ భావమే వ్యక్తమైంది. వ్యతిరేకత రాలేదు. అలాగని వైసీపీ ఆశించిన స్థాయిలో మద్దతు కూడా రాలేదు. ఈ వ్యవహారం తమకు సంబంధించినది కాదన్నట్లుగా ప్రజలు మౌనంగా ఉండిపోయారు. ఇటువంటి స్థితిలో మూడు రాజధానులపై వెనక్కి వెళితే ఎంతోకొంత రాజకీయంగా నష్టం జరుగుతుందనేది వైసీపీ నాయకత్వం ఆలోచన. అందుకే అప్పుడప్పుడు తమ వైఖరిని పునరుద్ఘాటిస్తుంటారు. కరోనా సమయంలోనూ ఇదే విషయాన్ని మరోమారు చెప్పడంలోని ఆంతర్యమదే. న్యాయస్థానం నిరోధిస్తే తప్ప ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి వెళ్లే అవకాశం లేదు. తగ్గినట్లు కనిపిస్తే ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది. కర్నూలుకు న్యాయ రాజధాని తరలింపు మాత్రం హైకోర్టు నిర్ణయంతో ముడి పడి ఉంటుంది. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విషయంలో తొలి అడుగులు వేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.విశాఖ పట్నంలో కార్యనిర్వాహక రాజధానికి అవసరమైన ఏర్పాట్లు పక్కాగానే సాగుతున్నాయి. అయితే మొత్తం సచివాలయాన్ని , శాఖాధిపతుల కార్యాలయాలను ఏకమొత్తంగా తరలించ ్కుండా క్రమ క్రమంగా వాటిని తీసుకెళ్లవచ్చునేది అధికారుల అంచనా. ప్రత్యేక కారణాలు చూపిస్తూ శాఖాధిపతులను అక్కడికి తరలించే ఏర్పాట్లు చేయనున్నట్లు తెలుస్తోంది. ఫిషరీస్, టూరిజం, ఇండస్ట్రీస్, మైనింగ్ వంటి కార్యాలయాలను తొలిదశలో ఏర్పాటు చేయవచ్చని చెబుతున్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంతో ప్రభుత్వం దాదాపు అక్కడి నుంచే పని చేస్తుంది. నామమాత్రంగానే అమరావతి మిగిలిపోతుంది. ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి పనిచేయాలనేది న్యాయస్థానాలు నిర్దేశించలేవు. అందువల్ల దానిని అవకాశంగా తీసుకుంటూ క్యాంపు కార్యాలయమే ముఖ్యమంత్రి ప్రధాన కార్యాలయంగా రూపుదాల్చే అవకాశం ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్ నుంచే అన్ని పనులు చక్కబెడుతున్నారు. సమీక్షలు నిర్వహిస్తున్నారు. సెక్రటేరియట్ కు సీఎం వెళ్లడమనే విధానానికి ఆయన ఎప్పుడో స్వస్తి పలికేశారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు సాగుతున్నట్లు వైసీపీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.కోర్టు పరిధిలో ఉన్న అంశాలపై వ్యాఖ్యానాలు చేసినా, న్యాయస్థానం తీర్పును ప్రభావితం చేసే విధంగా మాట్లాడినా కోర్టు ధిక్కారం కిందకు వస్తుంది. ప్రజల దృష్టిలో న్యాయస్థానాల ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా కూడా మాట్లాడకూడదు. కానీ విజయసాయి రెడ్డి, బొత్స సత్యనారా యణ చేసిన వ్యాఖ్యలు రాజదానుల అంశం న్యాయస్తానాలకు సంబంధం లేదన్నట్లుగా ఉన్నాయి.దీనిపై ఎవరైనా విజయసాయిరెడ్డి, బొత్సలపై కేసులు వేసే అవకాశమూ ఉంది. సీఆర్డీఏ చట్టం రద్దు, మూడు రాజధానుల బిల్లు న్యాయబద్ధతను రాజ్యాంగ పరంగా హైకోర్టు పరిశీలిస్తోంది. తీర్పు వచ్చే వరకూ సాంకేతికంగా, చట్టపరంగా తరలింపు సాధ్యం కాదు. కానీ ముఖ్య మంత్రి కార్యక్షేత్రాన్ని మార్చుకోవడం ద్వారా పరోక్షంగా పాలన రాజధానిగా విశాఖకు గుర్తింపు తీసుకు రావచ్చు. దీనిని కోర్టు అడ్డుకోజాలదు. అదే మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా ప్రతిపక్షాలకు స్పష్టమైన సంకేతాలు పంపాలని వైసీపీ భావిస్తోంది. కరోనా ఉద్ధృతి సద్దుమణిగిన తర్వాత మొదటి ప్రాధాన్యంగా విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు ఉంటుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

# రేషన్ కార్డులో ప్రత్యేక యాప్ ద్వారా తప్పొప్పులు

గుంటూరు, జూన్ 5, (న్యూస్ పల్స్)రేషన్‌కార్డు పొందాలన్నా, అందులో తప్పొప్పులను సరి చేసుకోవాలన్నా పెద్ద ప్రహసనంగా ఉండేది. పనులు మానుకుని ప్రభుత్వ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. నెలలు గడిచినా సమస్య పరిష్కారమయ్యేది కాదు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. జిల్లాలో నవశకం సర్వే ఆధారంగా కొత్త బియ్యం కార్డులను పంపిణీ చేశారు. ఆ కార్డుల్లో ప్రింటింగ్ తప్పొప్పులను సరి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశాన్ని కూడా కల్పించింది. ఈ ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా సాగుతోంది. ఇళ్లకు వచ్చే వలంటీర్లకు ప్రజలు సరైన సమాచారాన్ని ఇస్తే ప్రత్యేక యాప్ ద్వారా తప్పొప్పులను సరి చేస్తున్నారు.జిల్లాలో 14,67,777 కుటుంబాలకు రైస్ కార్డులు అందజేశారు. వాటిలో దాదాపు 41,08,299 మందికి ఈకేవైసీ (ఎలాక్ట్రానిక్ నో యువర్ క్లయింట్) వివరాలు నమోదు చేయాలి. ప్రతి ఒక్కరి ఈకేవైసీ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం వలంటీర్లు వారి పరిధిలోని ఇళ్లకు వెళ్లి ఈకేవైసీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 9,51,702 కుటుంబాలకు చెందిన 21,54,158 మంది వివరాలు సేకరించారు. మిగిలిన 5,16,070 కుటుంబాలకు సంబంధించి 19,54,141 మంది ఈకేవైసీని తీసుకోనేందుకు వలంటీర్లు సర్వే చేస్తున్నారు. ప్రస్తుతం అందజేసిన 14,67,777 కార్డుల్లో చాలా వరకు కుటుంబ పెద్ద (కార్డు హోల్డర్), కార్డులోని ఇతరుల సంబంధాలు తికమకగా ఉన్నాయి. వీటిని సరి చేస్తున్నారు. కొన్ని కార్డుల్లో సంబంధం లేని వారి పేర్లు ఉండడంతో తొలగింపు, చేర్పుల ప్రక్రియ మొదలైంది. తొలగింపు విషయంలో కేవలం మృతుల పేర్లు, కుటుంబానికి సంబంధం లేని వ్యక్తుల వివరాలను తొలగిస్తున్నారు. చేర్పులు విషయంలో కొత్తగా పెళ్లయిన కోడళ్లు, ఏ కార్డులోనూ లేని వారిని వారి కుటుంబానికి ఉండే కార్డులో చేర్చుతారు.జిల్లాలో కొత్తగా బియ్యం కార్డు కోసం 'స్పందన'లో దరఖాస్తు చేసుకున్న వారిలో 49,791 మంది రేషన్‌కార్డుల పొందేందుకు అర్హత పొందారు. వీరు ఇప్పటి వరకు ఎలాంటి రేషన్ కార్డు పొందలేదు. వీరికి కొత్తగా కార్డులు మంజూరు చేసే ప్రక్రియ మొదలైంది. కార్డు మంజూరు ఉత్తర్వులు రావడంతో ఆధార్ కార్డు ఆధారంగా రేషన్ సరుకులను ఇప్పటికే వీరు పొందుతున్నారు.రేషన్‌కార్డులోని ప్రతి సభ్యుడి ఆధార్ వివరాలు అందులో ఉన్నాయి. అయితే కొంతమందికి సంబంధించి తప్పుడు ఆధార్ నంబర్లు ప్రింట్ కావడంతో తీవ్ర ఇబ్బంది నెలకొంది. దీంతో వారికి రేషన్ అందడంలేదు. అయితే ఆధార్ సీడింగ్ తప్పొప్పులను సరి చేయడాన్ని ప్రస్తుతానికి పెండింగ్‌లో ఉంచారు. త్వరలోనే దీనికి సంబంధించి కూడా ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తాయని అంటున్నారు.కొన్ని కార్డుల్లో వివరాలు తప్పుగా నమోదయ్యాయి. ముఖ్యంగా కుటుంబ పెద్దతోపాటు ఇతరుల వివరాలు తికమకగా ఉన్నాయి. కొందరికి ఈకేవైసీ లేదు. చనిపోయిన వారి పేర్లు తీసివేయడం, కొత్తగా పెళ్లి అయిన వారు, కార్డుల్లో లేని వారిని చేర్చడం తదితర వివరాలను వలంటీర్ల ద్వారా ప్రత్యేక యాప్‌తో సర్వే చేయించారు.

# మళ్ళీ ప్రమాణ రాజకీయాలు

గుంటూరు, జూన్ 5, (న్యూస్ పల్స్)ఏపీలో ప్రమాణాల రాజకీయాలు కొత్తేమీ కాదు. ఇంతకుముందు కూడా వైసీపీ మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేల మధ్యలో పెద్ద ఎత్తున దుమారం రేపింది ఈ ప్రమాణాలే. అయితే ఇలాంటివి మానుకోవాలని ఇరు పార్టీల అధినేతలు అప్పట్లో వైసీపీ, టీడీపీ నాయకులకు సూచించారు. అయితే అప్పట్లో ఇవి కాస్త తగ్గినట్టే కనిపించినా.. ఇప్పుడు మళ్లీ తెరమీదకు వచ్చాయి. దీంతో మళ్లీ రాజకీయాలు రాజుకుంటున్నాయి.గుంటూరులోని వినుకొండలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఫౌండేషన్ సంస్థకు ఎన్ ఆర్ ఐల నుంచి నిధులు వస్తున్నాయంటూ ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆరోపించారు.దీంతో జీవీ ఆంజనేయులు కోటప్పకొండపై ప్రమాణానికి సిద్ధమయ్యారు. దమ్ముంటే అక్కడకు వచ్చి ప్రమాణం చేయాలంటూ సవాల్ విసిరారు. దీంతో బొల్లా స్పందిస్తూ ప్రమాణాలు వద్దని, బ్యాంకు బ్యాలన్స్ షీటుతో వస్తే చర్చిద్దామంటూ చెప్పారు. కానీ దీనిపై జీవీ రిప్లై ఇవ్వలేదు. కానీ ఆయన అనుచరులు మాత్రం హల్ చల్ చేస్తున్నారు. దీంతో పోలీసులు జీవీ ఇంటివద్ద భారీగా మోహరించారు. ఎటూ వెళ్లొద్దంటూ ఆయన్ను నిలువరిస్తున్నారు.

# సిక్కోలులో వాహనమిత్ర టాప్

శ్రీకాకుళం, జూన్ 5, (న్యూస్ పల్స్)ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వైఎస్సార్ వాహనమిత్ర పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్లలో శ్రీకాకుళం జిల్లా ముందంజలో నిలిచింది. అధికారులు, సిబ్బంది చొరవ తీసుకుని నమోదు చేయించడంతో గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది కొత్తగా 1434 మందికి ఈ పథ కం ద్వారా లబ్ది చేకూరనుంది. ఆటో, టాక్సీలు కలిగి ఉన్న ప్రతి లబ్దిదారుడికి ఇన్సూరెన్స్‌లు, టాక్స్‌లు, మరమ్మతులు నిమి త్తం ప్రతి సంవత్సరం రూ.10 వేలు అందజేస్తున్నారు. ఈ ఏడాదికి సంబంధించి లబ్దిదారుల ఖాతాలో వాహనమిత్ర సొమ్ము జమ చేయనున్నారు. ప్రధానంగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వాహనమిత్ర కోసం దరఖాస్తు చేసుకోవడం చాలామంది డ్రైవర్లకు సులభతరంగా మారింది. ఎన్ని పనులు ఉన్నప్పటికీ గ్రామ సెక్రటరీకు దర ఖాస్తు ఇవ్వడంతో పాటు ఆయన దగ్గరుండీ వా హనాన్ని పరిశీలించడం, వెంటవెంటనే ఆన్‌లైన్ చేయడంతో ఈ ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. 2019 అక్టోబర్‌లో ప్రారంభించిన వైఎస్సార్ వాహన మిత్ర పథకం ఎంతో మంది ఆటో, టాక్సీ డ్రైవర్లకు చేయూతనిచ్చింది. ఈ పథకానికి గతేడాది 13,735 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 13,539 మందికి రూ.10వేలు ప్రోత్సా హకం లభించింది. గతేడాదిలో రెన్యువల్స్, ఈఏడాదిలో కొత్తగా దరఖాస్తు చేసిన లబ్దిదారులు కలిపి 14,973 మందితో జాబితా ఖరారయ్యింది. రాష్ట్రంలో మిగిలిన అన్ని జిల్లాల్లో కంటే శ్రీకాకుళంలోనే అత్యధికంగా రిజి?రస్టేషన్లు కావడం విశేషం. జిల్లాలో క్యాబ్స్, ఆటోలు కలిపి 30,804 వరకు ఉన్నాయి. నాకు సొంత ఆటో ఉన్నప్పటికీ అవగాహన లేకపోవడంతో గతేడాది దరఖా స్తు చేయలేకపోయాను. ఈసారి ఆర్టీవో అధికారులు మార్గమధ్యలో తనిఖీలు చేస్తూ వా హనమిత్రకు దరఖాస్తుపై ఆరా తీశా రు. మా గ్రామంలో సచివాలయ సిబ్బంది ద్వారా వాహనమిత్రకు దరఖాస్తు చేశాను. ఏడాది పూర్తికాకుండానే రెండోసారి రాష్ట్రవ్యాప్తంగా అర్హత ఉన్న ప్రతి టాక్సీ డ్రైవర్ అకౌంట్‌లో రూ.10వేలు వేయడం గొప్ప నిర్ణయం.

# 11 శాతమే మౌలిక సదుపాయాలకు ఖర్చు

విజయవాడ, జూన్ 5, (న్యూస్ పల్స్)జగన్ యువ ముఖ్యమంత్రిగా రెండేళ్ల పాలన పూర్తి చేశారు. ఆయనకు ఏమి అనుభవం ఉందని ముఖ్యమంత్రిగా జనాలు చాన్స్ ఇస్తారని ఎకసెక్కం ఆడిన వారంతా ముక్కున వేలేసుకునేలా జగన్ ప్రజల మనసెరిగి పాలన చేస్తున్నారు. ఒక ప్రభుత్వంలో ఫలనా డిమాండ్ పెడితే అది అమలు కావడానికి ఎన్ని తరాలు పడుతుందో అన్నదే ఇప్పటి దాకా అంతా అనుకునే విషయం. కానీ జగన్ తలచుకుంటే అది వెంటనే అమలు లోకి వస్తోంది. అలా చాలా నిర్ణయాలను ఆయన తీసుకుని సంచలనం సృష్టించారు.జగన్ అప్పులు లక్షల కోట్ల దాకా తెచ్చారు. జనాలకు చిల్లరగా చేసి పంచుతున్నారు. ఇదే విమర్శను తెలుగుదేశం పార్టీ నుంచి అన్ని విపక్షాలూ చేస్తూ వస్తున్నాయి. అంతకు మించి వారు ఒక్క మాట కూడా అనలేకపోతున్నాయి. దానికి కారణం జగన్ తెచ్చిన డబ్బుని అంతా పారదర్శకంగా ఉపయోగించడమే. నూటికి తొంబై శాతం ఆదాయాన్ని ఆయన నగదు బదిలీ పథకం కింద జనాలకు నేరుగా అందించడం వల్ల ఎక్కడా అవినీతి అన్న మాట లేకుండా పోతోంది. దాంతో ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఇంత డబ్బు అప్పులుగా తెచ్చి మింగేశారు అనే సాహసం చేయలేకపోతోంది.ఇక 2020-21 ఆర్థిక సంవత్సరం చూసుకుంటే కరోనా మొదటి దశ వల్ల ప్రభుత్వానికి ఆదాయం గణనీయంగా తగ్గింది. మొత్తంగా ఒక లక్షా 17 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేంద్ర నిధులతో కలుపుకుని ఏపీకి వచ్చాయి. దాంతో మరో 57 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం అప్పుగా చేసిందని కాగ్ రిపోర్ట్ బయటపెట్టింది. సరే ఇంత పెద్ద మొత్తంలో అప్పులు తెచ్చారు కదా మరి ఏం చేశారు అంటే అదంతా కళ్ల ముందు కనిపిస్తోంది. ఇందులో జగన్ సర్కార్ ప్రాధాన్యతా క్రమంలో 90 శాతం సంక్షేమ కార్యక్రమాలకే వెచ్చింది. మౌలిక కల్పనకు కేవలం 11 శాతం మాత్రమే కేటాయించింది. నిజమే ఆర్థిక నిపుణులు దీన్ని తప్పు పట్టవచ్చు. వేస్ట్ అని కూడా అనవచ్చు. కానీ నిజంగా అది వృధా ఎలా అవుతుంది. మానవ వనరుల అభివృద్ధికే ప్రభుత్వం

ఖర్చు చేసిందని మేధావులు అంటున్నారు.జగన్ మీద అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఆయన లక్ష కోట్ల రూపాయల దాకా తన తండ్రిని అడ్డంపెట్టుకుని అవినీతి చేశారని ఈ రోజుకీ విపక్షాలు చేస్తున్న విమర్శలు. అయితే అవన్నీ పక్కన పెడితే ఆయన రెండేళ్ళుగా సీఎం గా పాలిస్తున్న రాష్ట్రంలో అవినీతి మచ్చ లేకపోవడం కంటే గొప్ప రికార్డు వేరేది లేదని అంటున్నారు. నిజానికి జగన్ ని ఎన్ని రకాలుగా విమర్శిస్తూ వస్తున్న తెలుగుదేశం సైతం నిధులను అభివృద్ధికి ఖర్చు చేయడంలేదు అంటోంది తప్ప అవినీతి చేశారు. జేబులో వేసుకున్నారు అని మాత్రం అనలేకపోతోంది. ఇక బీజేపీ కి చెందిన ఏపీ ఇంచార్జి సునీల్ డియోధర్ లాంటి వారు అయితే తెచ్చిన అప్పులన్నీ జగన్ సర్కార్ పంచుడు కార్యక్రమనికే వాడుతోంది అని మాత్రమే విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఒక్క విషయంలో జగన్ విపక్షాలకు థాంక్స్ చెప్పుకోవాలేమో.

# టీడీపీ, జనసేన సయోధ్య

విజయవాడ, జూన్ 5, (న్యూస్ పల్స్)వచ్చే ఎన్నికలకు టీడీపీ అధినేత చంద్రబాబు ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు. అయితే ఈసారి చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసే సాహసం చేయరు. ఇప్పటికి రెండు సార్లు ఒంటరిగా పోటీ చేసి చంద్రబాబు చేతులు కాల్చుకున్నారు. మరోసారి ఆ తప్పిదం చేయరు. ఇందుకోసం జనసేన పార్టీని తన జత చేర్చుకోవాలన్నది చంద్రబాబు ఆలోచనగా ఉంది. ఆయన ఇప్పటికే లింగమనేని రమేష్ ను రంగంలోకి దించారని ప్రచారం జరుగుతోంది.చంద్రబాబుకు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మధ్య సయోధ్య కుదర్చడానికి లింగమనేని రమేష్ ప్రయత్నాలు ప్రారంభించినట్లు చెబుతున్నారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు అమరావతిలో నివాసం ఉంటున్నారు. ఆయనకు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. అదే సమయంలో పవన్ కల్యాణ్ కు కూడా లింగమనేని రమేష్ ఆత్మీయుడే. ఇద్దరినీ కలిపే బాధ్యతను ఆయన తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.వచ్చే ఎన్నికల్లో జనసేనతో కలసి పోటీ చేయకపోతే గెలుపు కష్టమేనని భావించిన చంద్రబాబు ఎన్నికలకు ముందుగానే పొత్తు కుదుర్చుకోవాలని భావిస్తున్నారు. జనసేన కు కొన్ని ఎక్కువ స్థానాలను కేటాయించైనా దరి చే?ర్చుకోవాలన్నది చంద్రబాబు ప్రయత్నం. బీజేపీని పక్కన పెట్టి వస్తే ఇంకా మంచిదన్నది చంద్రబాబు అభిప్రాయం. ఏపీలో బీజేపీపైన వ్యతిరేకత పెరగడంతో దానితో కలసి వెళితే గెలుపు కష్టమేనన్నది చంద్రబాబు భావన.అందుకోసం లింగమనేని రమేష్ ను చంద్రబాబు ఉపయోగించుకుంటున్నారని చెబుతున్నారు. చంద్రబాబుతో ఇటీవల హైదరాబాద్ లో ఆయన సమావేశమయినట్లు కూడా తెలిసింది. జనసేనకు కొన్ని ప్రాంతాల్లోనే పట్టు ఉండటం, ప్రధానంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువ సీట్లను వదులుకోవడానికైనా చంద్రబాబు సిద్ధపడినట్లు తెలుస్తోంది. పవన్ కల్యాణ? ఈ ప్రతిపాదనపై ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

# చినబాబుపై ఫోకస్ పెట్టిన వైసీపీ

గుంటూరు, జూన్ 5, (న్యూస్ పల్స్)చంద్రబాబు సీనియర్ రాజకీయవేత్త. ఆయన ఒక విజన్ ఉందన్నది ఎవరైనా అంగీకరిస్తారు. అలాగే విపత్తు సమయాల్లో చంద్రబాబు పనితీరు కూడా అందరినీ ఆకట్టుకుంటుంది. అయితే వచ్చే ఎన్నికల్లోనూ చంద్రబాబు ఫేస్ తోనే ఎన్నికలకు వెళితే తమకు కొంత ఇబ్బంది తలెత్తుతుందన్నది వైసీపీ భావన. ఎవరు అవునన్నా , కాదన్నా చంద్రబాబును సమర్థించే వారిలో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారు. దీంతో వైసీపీ వ్యూహం మార్చినట్లే కనపడుతుంది.వచ్చే ఎన్నికల్లో గెలిస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి కారనే ప్రచారాన్ని వైసీపీ ఉధృతం చేస్తోంది. వై?సీపీ సోషల్ మీడియా వింగ్ కూడా టీడీపీ ముఖ్మమంత్రి అభ్యర్థి లోకేష్ అంటూ పెద్దయెత్తున ప్రచారం చేస్తుంది. ఇది పక్కా వ్యూహం ప్రకారమే జరుగుతుందని టీడీపీ భావిస్తుంది. చంద్రబాబు ఇప్పటికే 70 ఏళ్లు దాటిపోయారు. వచ్చే ఎన్నికల నాటి వరకూ పార్టీని ఆయన నడపగలిగినా, ముఖ్యమంత్రి మాత్రం లోకేష్ అంటూ వైసీపీ చెబుతోంది.లోకేష్ పై ఇప్పటికే ప్రజల్లో సదభిప్రాయం లేదు. యువకుడు కావడం, సామాజిక అంశాలపై అవగాహన లేకపోవడం, మాట్లాడే తీరు బాగా లేకపోవడంతో దీనిని వైసీపీ క్యాష్ చేసుకోవాలని చూస్తుంది. అందుకే ఇటీవల మంత్రులు కూడా చంద్రబాబుపై చేసే విమర్శల్లో లోకేష్ ప్రస్తావన తీసుకువస్తుంది. తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయడానికే చంద్రబాబు ప్రభుత్వంపై లేని పోని అభాండాలు వేస్తున్నారని వైసీపీ మంత్రులు ఆరోపిస్తున్నారు.లోకేష్ ను ఫోకస్ చేస్తే తమకు లబ్ది చేకూరుతుందన్నది వైసీపీ నేతల అభిప్రాయం.

# కొనకళ్ల..ఇంటికే పరిమితం...

విజయవాడ, జూన్ 5, (న్యూస్ పల్స్)2019 ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలో టీడీపీ పరిస్థితి మరీ ఘోరంగా తయారైన విషయం తెలిసిందే. జగన్ దెబ్బకు ఆ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ఇంత ఘోరమైన ఓటమితో పార్టీ నేతలు ఎక్కడికక్కడ చేష్టలుడిగి చూస్తున్నా సరే చంద్రబాబు ఈ వయస్సులోనూ తన వంతుగా పోరాడుతూనే వస్తున్నారు. జగన్ దెబ్బకు చాలామంది నాయకులు సైలెంట్ అయిపోయినా సరే బాబు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లాల వారీగా అధ్యక్షులని పక్కనబెట్టి, పార్లమెంట్ స్థానాల వారీగా అధ్యక్షులని పెట్టారు.అయితే ఈ అధ్యక్షులని నియమించి 10 నెలలు అవుతుంది. కానీ వీరిలో ఇద్దరు, ముగ్గురు మినహా మిగిలిన నేతలు ఎవ్వరూ కూడా పెద్దగా పార్టీని బలోపేతం చేయలేకపోయారని చెప్పొచ్చు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీకి మంచి ఫలితాలు రాలేదు. టీడీపీకి కంచుకోటగా ఉండే కృష్ణా జిల్లాలో సైతం దారుణమైన ఫలితాలు వచ్చాయి. ఇక్కడున్న పార్లమెంట్ అధ్యక్షులు టీడీపీకి మంచి విజయాలు అందించలేదు. అయితే విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం కాస్త పర్వాలేదనిపిస్తున్నారు. ఆయన పార్లమెంట్ స్థానంలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాక్టివ్‌గా తిరుగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు.ఆయనకు పదవి ఇచ్చినప్పుడు పార్టీ నేతలే పెదవి విరిచారు. ఓ అవుట్ డేటెడ్ నేతకు ఈ పదవా ? అని నోరెళ్లబెట్టిన వారే ఇప్పుడు నెట్టం యాక్టివ్‌గానే ఉంటున్నారని మెచ్చుకుంటోన్న పరిస్థితి. కానీ, మచిలీపట్నం అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ అంత యాక్టివ్‌గా ఉండటం లేదు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో పెద్దగా తిరగడం లేదు. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ ఏడు నియోజకవర్గాల్లో టీడీపీ పట్టు సాధించలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం టీడీపీ దారుణంగా ఓడిపోయింది.అయితే విజయవాడ పరిధిలో కూడా టీడీపీకి ఘోరమైన ఫలితాలే వచ్చాయి. అలా అని నెట్టెం పార్టీని పట్టించుకోకుండా లేరు. నిత్యం తన పరిధిలో ఉన్న నియోజకవర్గాల నాయకులతో మాట్లాడుతూ, టీడీపీకి జవసత్వాలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పైగా ఇక్కడ కొనకళ్లకు పామర్రులో కాగిత గ్యాంగ్, బందరులో కొల్లు రవీంద్ర వర్గం, గన్నవరంలో టీడీపీ కేడర్‌తో విబేధాలు ఉన్నాయి. పైగా కొనకళ్లకు ఈ పదవి చేపట్టడం సుతరామూ ఇష్టం లేదు. ఈ పదవి నాకెందుకు.. నా కుమారుడికి పెడన పగ్గాలు ఇస్తే చాలని పార్టీ నేతలతో అంటున్నారట.నెట్టెంకు ప్రత్యక్ష రాజకీయాల నుంచి చాలా గ్యాప్ వచ్చినా.. ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తెరవెనక మానిటరింగ్ చేస్తుంటే వరుసగా రెండు సార్లు ఎంపీగా గెలిచిన కొనకళ్ళ నారాయణ మాత్రం అలాంటి పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. ఈయన ఎక్కువగా ఇంటికే పరిమితమవుతున్నారు. దీంతో కొనకళ్ళ సైకిల్‌ని సమర్ధవంతంగా తొక్కలేకపోతున్నారని పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు.

# రఘురాముడి ప్లేస్ ను శివరాముడితో భర్తీ

ఏలూరు, జూన్ 5, (న్యూస్ పల్స్)స్తుతం ఏపీ రాజకీయాల్లో నరసాపురం ఎంపీ కనుమూరు రఘురామ కృష్ణంరాజు హాట్ టాపిక్ అయ్యారు. వైసీపీ నుంచి గత లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన ఆయన కొద్ది రోజులకే పార్టీకి, సీఎం జగన్‌కు యాంటీ అయ్యారు. చివరకు ఆయన్ను ఏపీ సీఐడీ పోలీసులు అరెస్టు చేయడం? తనను పోలీసులు కొట్టారని రఘురామ కృష్ణంరాజు తీవ్రంగా ఆరోపించడం.. చివరకు ఆయన బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లడం లాంటి పరిణామాలు చకచకా జరిగిపోయాయి. రఘురామ కృష్ణంరాజుకు వైసీపీకి మధ్య మామూలు వైరుధ్యం లేదు.చివరకు రఘురామ కృష్ణంరాజు వర్సెస్ వైసీపీ వివాదంలో కులాలు, మతాల గొడవలు కూడా వచ్చేశాయి. రఘు సామాజిక వర్గమైన క్షత్రియ సామాజిక వర్గం కూడా రఘురామకు అనుకూలంగా కొందరు, వ్యతిరేకంగా కొందరు చీలిపోయారు. ఇటు జగన్ సైతం గత ఎన్నికల్లో ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఈ వర్గానికి ఎంపీ సీటుతో పాటు మూడు ఎమ్మెల్యే సీట్లు ఇస్తే ఇంత రచ్చ ఏంటన్న అసహనంలో ఉన్నారు. తాను సామాజిక వర్గానికి ఇంత చేసినా రఘురామ కృష్ణంరాజును వాళ్లు కట్టడి చేయలేదన్న కోపం అయితే జగన్‌లో ఉంది. ఈ క్రమంలోనే రఘురామ కృష్ణంరాజుతో పార్టీకి కలిగిన నష్టాన్ని అదే సామాజిక వర్గానికి చెందిన పొలిటికల్‌గా క్లీన్‌చిట్ ఉన్న మరో నాయకుడితో భర్తీ చేయాలని పార్టీలో తీవ్రస్థాయిలో తర్జన భర్జనలు జరుగుతున్నాయిరఘురామ కృష్ణంరాజు విషయంలో ఆ సామాజిక వర్గం నుంచి పార్టీకి అనుకున్న స్థాయిలో సపోర్ట్ రాలేదన్న ఆవేదన అయితే జగన్‌లో ఉంది. పై నుంచి ఆదేశాలు వస్తే తప్పా మంత్రి చెరుకువాడ రంగనాథ రాజు స్పందించని పరిస్థితి. నరసాపురం ఎమ్మెల్యే ముదునూరు ప్రసాదరాజు, ఉండి కన్వీనర్‌గా ఉన్న సీవీఎల్. నరసింహారాజు, నరసాపురం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న గోకరాజు రంగరాజు లాంటి నేతలు ఎవ్వరూ స్పందించలేదు. చివరకు వైజాగ్ నార్త్ కన్వీనర్‌గా ఉన్న కెకె. రాజుతో ప్రెస్‌మీట్లు పెట్టించి మరీ రఘురామ కృష్ణంరాజుకు కౌంటర్ ఇప్పించుకున్నారు. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రచ్చకు ఎక్కడంపై జగన్ తీవ్ర ఆగ్రహంగానే ఉన్నారు.ఇదంతా పక్కన పెడితే ఇప్పుడు రఘురామ కృష్ణంరాజుతో జరిగిన నష్టం భర్తీ చేసేందుకు టీడీపీ మాజీ ఎమ్మెల్యే కలువపూడి శివను పార్టీలోకి లాగేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నట్టు జిల్లాలో చర్చ నడుస్తోంది. ఉండి నుంచి గతంలో రెండు సార్లు విజయం సాధించిన శివ? గత ఎన్నికల్లో పార్లమెంటుకు పోటీ చేసి ఇదే రఘురామ కృష్ణంరాజుపై స్వల్ప తేడాతో ఓడిపోయారు. గత ఎన్నికల్లో ఓడిపోయాక శివ టీడీపీలో యాక్టివ్‌గా ఉండటం లేదు. శివకు వ్యాపార వ్యవహారాల లావాదేవీలు, అనుమతులు రావాల్సినవి కూడా చాలానే ఉన్నాయి.పార్టీ కోసం తాను ఎంతో చేశానని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గట్టి ఫైట్ చేసినా అధికారంలోకి వచ్చాక బాబు నన్ను గుర్తించలేదన్న ఆవేదన శివలో ఎక్కువగా ఉంది. అదే ఆయన ఇప్పుడు సైలెంట్‌గా ఉండడానికి కారణం. ఇప్పుడు అక్కడ టీడీపీ ఎమ్మెల్యే రాంబాబు పాతుకుపోయి ఉన్నారు. భవిష్యత్తులో అయినా శివ టార్గెట్ మంత్రి పదవే అని.. తనకున్న క్లీన్ ఇమేజ్‌తో వైసీపీ నుంచి ఆ దిశగా హామీలు వస్తే ఆయన పార్టీ మారేందుకు కూడా సిద్ధమే అంటున్నారు. అటు వైసీపీ, ఇటు శివకు ఉన్న అవసరాల నేపథ్యంలో పశ్చిమ వైసీపీలో ఏదైనా జరిగే ఛాన్స్ ఉంది.

# తగ్గనున్న వంట నూనెల ధరలు



ముంబై, జూన్ 5, (న్యూస్ పల్స్)వంట నూనెల రేట్లను కిందికి తెచ్చేందుకు ఇంపోర్ట్స్?పై డ్యూటీ తగ్గించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వంట నూనెల రేట్లు కిందటి నెలలో రికార్డు లెవెల్?కి చేరడంతో డ్యూటీ తగ్గింపు ప్లాన్? చేస్తోంది. ఇద్దరు సీనియర్? గవర్నమెంట్? ఆఫీసర్లు, పరిశ్రమ ప్రతినిధులు ఈ విషయం వెల్లడించినట్లు రాయిటర్స్ వార్తాసంస్థ? తెలిపింది. ఫైనల్? డెసిషన్? ఇంకా తీసుకోలేదు. డ్యూటీ తగ్గిస్తే లోకల్? రేట్లు దిగి రావడంతోపాటు, వాడకం? పెరుగుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఇంపోర్ట్? డ్యూటీ తగ్గిస్తే మలేషియా పామాయిల్?కు మేలు జరిగినట్లే. ఎందుకంటే మనం ఎక్కువగా దిగుమతి చేసుకునేది మలేషియా, ఇండోనేషియాల నుంచే. అంతేకాదు, డ్యూటీ తగ్గింపు వల్ల దేశీయంగా ఆవాలు, సోయాబీన్?, వేరుశనగల రేట్లు కూడా కిందకి వస్తాయి. వంట నూనెల దిగుమతులపై డ్యూటీ తగ్గింపు ప్రపోజల్? రివ్యూ చేస్తున్నట్లు సీనియర్? ఆఫీసర్? ఒకరు చెప్పారు. ఫైనల్? డెసిషన్?ను గవర్నమెంటు ఈ నెలలోనే తీసుకోనుందని కన్జూమర్? ఎఫెయిర్స్? మినిస్ట్రీ అధికారి పేర్కొన్నారు. డ్యూటీ తగ్గింపు రివ్యూ ప్రపోజల్? డిస్కషన్స్??లో ఈ మినిస్ట్రీ కూడా ఉంది. వంట నూనెల రేట్లు గత ఏడాది కాలంలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. కరోనా దెబ్బకి ఓవైపు ఆదాయం తగ్గితే, మరోవైపు పెట్రోల్?, డీజిల్? రేట్ల మోతతో ఇబ్బందులెదుర్కొంటున్న జనం, వంట నూనెల మంటతో మరింత చిక్కుల్లో పడ్డారు. వంట నూనెల అవసరాల కోసం మూడింట రెండొంతులు దిగుమతుల మీదే మన దేశం ఆధారపడుతోంది. పామాయిల్? దిగుమతులపై డ్యూటీ ప్రస్తుతం 32.5 శాతం ఉండగా, సోయాబీన్?, సోయా ఆయిల్?పై 35 శాతం విధిస్తున్నారు. పామాయిల్? ఇండోనేషియా, మలేషియాల నుంచి వస్తుండగా, సోయా ఆయిల్?, సన్?ఫ్లవర్? నూనెలు అర్జంటీనా, బ్రెజిల్?, ఉక్రెయిన్?, రష్యా దేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి.ఈ ఏడాది ఏప్రిల్?లో క్రూడ్? పామాయిల్ ఇండియా పోర్టులకు వచ్చేటప్పటికి టన్ను రేటు 1,173 డాలర్లు . అంతకు ముందు ఏడాది ఈ రేటు 599 డాలర్లు మాత్రమేనని సాల్వెంట్? ఎక్స్?ట్రాక్టర్స్? అసోసియేషన్? ఆఫ్? ఇండియా (సీ) డేటా వెల్లడిస్తోంది. వంట నూనెల రేట్లు తగ్గడానికి ప్రభుత్వం కిందటి వారం పెట్టిన మీటింగ్?లో సీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. టాక్సుల ద్వారా వచ్చే రెవెన్యూతో కన్జూమర్లకు వంట నూనెలపై సబ్సిడీ ఇవ్వమని ఈ మీటింగ్?లో ప్రపోజల్? పెట్టినట్లు సీ ప్రతినిధి బీ వీ మెహతా చెప్పారు. పేద ప్రజలకు తక్కువ రేటుకే వంట నూనెలను ప్రభుత్వం ఇవ్వొచ్చని, ఇందుకు ఇంపోర్ట్? డ్యూటీ తగ్గించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.వంట నూనెల ఇంపోర్ట్? డ్యూటీ తగ్గింపు ప్రపోజల్?పై డిస్కషన్స్?లో ఖరీఫ్? పంట సాగు విస్తీర్ణం చూసి, అప్పుడే డెసిషన్ తీసుకోవాలనుకుంటున్నట్లు మరో సీనియర్? గవర్నమెంటు ఆఫీసర్? చెప్పారు. మరో ఆలోచన ఏమంటే, డ్యూటీ తగ్గించి, ఎఫెక్ట్? ఎలా ఉంటుందో చూడాలనేదని పేర్కొన్నారు.? ఎందుకంటే, డ్యూటీ తగ్గించాక సప్లయర్లు తమ రేట్లు పెంచే రిస్క్? కూడా ఉంటుందని చెప్పారు. వంట నూనెలపై ఇంపోర్ట్? డ్యూటీ తగ్గింపును దేశీయ పరిశ్రమ రంగంలో కొందరు వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల విదేశీ సప్లయర్లకే మేలు కలుగుతుందని, దేశంలో నూనె గింజలు సాగు చేసే రైతులకు నిరుత్సాహం కలిగిస్తుందనేది వారి వాదన. డ్యూటీ తగ్గిస్తే, మన రైతులు పంట సాగు విస్తీర్ణం పెంచడానికి ఇష్టపడకపోవచ్చని కన్జూమర్? ఎఫెయిర్స్? మినిస్ట్రీ అధికారి చెప్పారు. రెవెన్యూ పరంగా ప్రభుత్వానికి ఇబ్బందులు లేవని, అవి కిందటేడాది లెవెల్?లోనే ఉంటాయని అన్నారు. గత ఏడాది కాలంగా వంట నూనెల రేట్లు పెరిగాయి కాబట్టి, రెవెన్యూ సమస్య రాదని పేర్కొన్నారు.

## రైతుల మరణాలు దేశానికే అరిష్టం సీపీఐ

నంద్యాల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల బలిదానాలను ఖండించండి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుల డిమాండ్. స్థానిక సాయిబాబా నగర్ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతులను దగ్ధం చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏ ఐ టి యు సి అధ్యక్షులు డి శ్రీనివాసులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతే రాజు రైతే దేశానికి వెన్నెముక రైతు లేనిదే దేశం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల చేతులకు సంకెళ్లు వేసి వారి మీద కుట్రపూరితమైన కేసులు బనాయించడం జరిగిందని అన్నారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమములో 500 మంది రైతులు మరణించడం జరిగిందని మండిపడ్డారు. లాక్ డౌన్ వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అల్లాడుతుంటే దొడ్డిదారిన కొత్త కొత్త చట్టాలను తీసుకు వస్తున్నారని తెలిపారు. పార్లమెంటులో రైతులకు వ్యతిరేకంగా చేసిన నల్ల చట్టాలను రద్దు చేయాలని గ్రామగ్రామాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ ఉన్నారు కేంద్ర ప్రభుత్వం సమావేశాలతో కాలయాపన చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాది రైతు ప్రభుత్వం అని వ్యవసాయాన్ని పండుగ చేద్దామని చెప్పుకొని ఈ ప్రభుత్వం కూడా పార్లమెంటులో నల్ల చట్టాలకు అనుకూలంగా వ్యవహరించారని విమర్శించారు. రాష్ట్రంలో మాత్రం మాది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్నారు 23 మంది ఎంపీలు ఉంటే కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు మంజూరు చేసుకుంటామని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రైతాంగాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ బిల్లులను ఉపసంహరించుకునే వరకు ఎంపీల చేత తీర్మానం చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలను రద్దు చేసే వరకు గ్రామగ్రామాన కూడా రైతులతో మమేకమై రాబోయే దినములలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లో ఏ ఐ వై ఎఫ్ అధ్యక్షుడు చైతన్య భవన నిర్మాణ సహాయ కార్యదర్శి భాష రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల అనుమానాలను నివృత్తి చేయాలి

**ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్**

నెల్లూరు ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 20 20 ప్రవేశ పెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులకు ఇటీవల జరిగిన యూనియన్ మీటింగ్ లో 50 శాతం ఉపాధ్యాయులకు ప్రమోషన్ అవకాశం వస్తుందని తెలియజేశారు. కానీ ఇప్పుడు వస్తున్న వార్తలు, న్యూస్ పేపర్స్ గాని ,టీవీ చానల్స్, వాట్సాప్ , ఫేస్ బుక్ లలో వివిధ రకాలైన వస్తున్నాయి అని పేర్కొన్నారు. అందువల్ల ఉపాధ్యాయ లోకం మానసిక ఆందోళనకు గురవుతున్నారు అని ఆరోపించారు. ప్రభుత్వం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ మీద ప్రభుత్వం యొక్క విధి విధానాలను, ఉపాధ్యాయ లోకానికి తెలియ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దానికి సంబంధించిన పూర్తి విధివిధానాలను బహిర్గతపరచి , ఉపాధ్యాయులకు ఉన్న అనుమానాలను, నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. దీనిమీద సూచనలు,సలహాలు యూనియన్స్, ఉపాధ్యాయులు నుంచి తీసుకోవాలని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రకటన పూర్తి, వివరాలతో విడుదల చేయవలసిన చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నామని ఏపీ పి డి ఎ జిల్లా అధ్యక్షులు బచ్చు.డేవిడ్ చిన్న బాబు,ఏ.పి.ప్రైమరీ ప్రధాన కార్యదర్శి కంచర్ల. మధుసూదన్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .

## పోలీసులపై దాడి?

నిర్మల్ నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామంలో పోలీసులపై అధికార టీఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి వర్గీయుల దాడి ఘటన కలకలం రేపింది. ? జెడ్పిటీసీ శ్రీనివాసరెడ్డి అన్న భార్య ఆత్మహత్య చేసుకోవడం, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా, పోస్టుమార్టమ్ నిర్వహించకుండా అంత్యక్రియలకు ప్రయత్నం అంతా వివాదస్పదమయింది. – సమాచారం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులుపై జెడ్పిటిసి అనుచరుల దాడి చేసారు. ఏఎస్ఐ సహా హోంగార్డు పై దాడి జరిగింది. పంచనామ లేకుండానే శవాన్ని ఖననం చేసారు. – అనంతరం సంఘటనా స్థలానికి ఎస్ఐ రాజు ఇతర పోలీసులు చేరుకునినారు.– పోలీసులతోకడెం జడ్పిటిసి శ్రీనివాస రెడ్డి సహా తన అనుచరులు తీవ్ర వాగ్వాదాని దిగారు.అధికార పార్టీకి చెందిన జెడ్పిటిసిశ్రీనివాస్ రెడ్డి సహా 8 మందిపై పోలీసలుఉ కేసు నమోదు చేసారు.

## నూతన వ్యవసాయ సంస్కరణ సాగు చట్టాలను రద్దు చేయాలి

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

నెల్లూరు మెడి ప్రభుత్వం ను?తన వ్యవసాయ సంస్కరణ సాగు చట్టాలు తీసుకొచ్చిందని ,ఆ సాగు చట్టాలను రద్దు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో డిల్లీ లో జరుగుతున్న రైతు సంపు?ర్ణ క్రాంతి దీవస్ మద్దతుగా జలదంకి మండలం గట్టుపల్లి గ్రామంలో సంఘిభావంగా నిరసన కార్యక్రమం చేపట్టిన ఏపి నెల్లూరు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు పేర్కొన్నారు .భారత దేశంలో గ్రామీణా ప్రాంతంల్లో 70% శాతం ఉన్న ప్రజలు వ్యవసాయ రంగంపై అదారపడి జీవిస్తున్నారు దేశ జిడిపిలో స్థ?ల దేశియె?త్పత్తి అదాయం వ్యవసాయ రంగం నుంచి సమాకురుతుందని దేశ శ్రామిక శక్తిలో అదిక భాగం ఈ రంగాలోనే ఉన్నారు. వ్యవసాయధార పరిశ్రమలైన ను?లు వస్త్ర పంచదార పరిశ్రమలు లాంటి వ్యవసాయ రంగంపైనే అదారపడి ఉందన్నారు. ను?తన వ్యవసాయ సాగు చట్టాలు వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కురుకుపోతుందన్నారు పంటల ఉత్పత్తులపై రైతులు హక్కులు కోల్పోయితారు కొత్త సాగు చట్టాలు వల్ల చిన్న చిన్న వ్యాపారాలు పరిశ్రమలు ము?సి వేతకు దారితీస్తాయన్నారు. దేశంలో 80 % శాతం మంది సన్నకారు చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారు గత సంవత్సరం జు?న్ 5 న ను?తన వ్యవసాయ రైతు వ్యతిరేఖ 3 సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ రాజ్యసభలో బిల్లు ప్రవేశ పెట్టి ఈ బిల్లు అమె?దింప జేసి రాష్ట్రపతి అమె?ద ముద్ర పోందిందన్నారు. దానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అదికార పక్షం వైసిపి పతిపక్షం టిడిపి రైతు వ్యతిరేఖ బిల్లును బలపరచటం సోచనీయమన్నారు. భారత దేశంలోని వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ ను కార్పొరేట్ చేతుల్లో పెట్టడానికి ఈ బిల్లు పని చేస్తుందన్నారు. మె?డి ప్రభుత్వం వ్యవసాయ రంగం కార్పొరేట్ చేతుల్లో పెడితే వ్యవసాయ కు?లీలు శ్రామికులు జీవనోపాధి కోల్పోయినతారు 1991 నుండి సంస్కరణ పేరుతో వ్యవసాయ రంగాన్ని పెట్టుబడిదారులకు బడా కార్పొరేట్ సంస్థలకు? లాభకరంగా మార్చుతు? వస్తున్నారి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 3 వ్యవసాయ సాగు చట్టాలను తక్షణమే రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమనికి మల్లి రాజు తదితరులు పాల్గొన్నారు .

## నిర్లక్ష్యం చేస్తే నీకే నష్టం

**మలేరియా సబ్ డివిజన్ ఆఫీసర్ ఆస్పరి సాయిబాబా**

పత్తికొండ కరోనా బ్లాక్ ఫంగస్, వైట్ ఫంగస్ తీవ్రంగా వ్యాపిస్తున్న సమయంలో నిర్లక్ష్యం చేయకుండా అందరూ పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని లేదంటే తీవ్రంగా నష్టపోతామని మలేరియా సబ్ డివిజన్ ఆఫీసర్ ఆస్పరి సాయిబాబా అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తుగ్గలి మద్దికెర మండలంలోని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ ఇస్తున్నామని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోకపోతే తీవ్రమైన వ్యాధులు సోకుతాయి అని చెప్పారు. మద్దికేర మండలంలోని బొమ్మనపల్లి గ్రామం లో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేశామన్నారు. జూన్ నెలలో దోమలు తీవ్రంగా ఉండటం వల్ల మలేరియా జ్వరాలు వచ్చే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ఈ సమయంలో దోమలు అధికంగా ఉంటే గ్రామ సర్పంచులు కార్యదర్శులు తగిన శ్రద్ధ వహిస్తే మెటీరియల్ సరఫరా చేస్తామన్నారు. పదిరోజుల్లో తుగ్గలి మండలం లోని చెన్నంపల్లి, రామలింగయ్యపల్లి, తుగ్గలి, శంకరబండ గ్రామాల్లో డిడిటి మందు పిచికారీ చేస్థామన్నారు. గతేడాది తీవ్ర ఇబ్బందులు పడిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి బ్లీచింగ్ పౌడర్ ను ఇంటింటికి వెళ్లి పిచికారి చేస్తున్నామని తెలిపారు. కార్యదర్శులు , సర్పంచులు ఆసక్తి కలిగిన వారు ఉంటే క్రిమి,కీటకాలు పారద్రోలేందుకు మెటీరియల్ అందజేస్తామన్నారు.

## దేశ సేవలనుంచి నిష్క్రమించిన నౌక సంధాయక్

విశాఖపట్నం 40 సంవత్సరాల పాటు దేశానికి సేవలందించిన భారతీయ నావికా దళానికి చెందిన హైడ్రోగ్రాఫిక్ సర్వే షిప్ ఐఎన్ఎస్ సంధాయక్ ఇక సెలవంటూ నిష్క్రమించింది.సర్వే మిషన్లు మాత్రమే కాకుండా, ఆపరేషన్ పవన్ – 1987 లో శ్రీలంకలో భారత శాంతి పరిరక్షక దళానికి సహాయం చేయడం, ఆపరేషన్ సరోంగ్, ఆపరేషన్ రెయిన్బో – 2004 లో సునామి తరువాత మానవతా సహాయం అందించడం.. తొలిసారిగా పాల్గొనడం వంటి అనేక ముఖ్యమైన కార్యకలాపాలలో ఈ నౌక చురుకుగా పాల్గొంది.టైగర్–ట్రయంఫ్ పేరుతో ఇండో–అమెరికా ఉమ్మడి నౌకా విన్యాసంలో కూడా ఈ నౌక పాల్గొంది. ఈఎన్ సి ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్–ఇన్–చీఫ్ వైస్ అడ్మిరల్ అజేంద్ర బహ దూర్ సింగ్, ఎవిఎస్ఎమ్, విఎస్ఎమ్ సమక్షంలో ఈ వీడ్కోలు కార్యక్రమం జరిగింది.1981 ఫిబ్రవరి 26న ఈ నౌకను విశాఖలోనే భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టారు. 40 ఏళ్ల వ్యవధిలో 200 పెద్ద హైడ్రో గ్రాఫిక్ సర్వేలను.. లెక్కలేనన్ని చిన్నపాటి సర్వేలను ఈ నౌక చేసింది. తూర్పు, పశ్చిమ తీరాలలో సముద్ర జలాల్లోనే కాకుండా అండమాన్ దీవులలో కూడా ఇది సర్వేలను చేపట్టింది.

# వేములదీవి స.హ బ్యాంకు అధ్యక్షుడు ఆరెస్టు

ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం లోని ది వేములదీవి ప్రాథమిక వ్యవసాయ మ్యూచవల్లీ ఎయిడడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (మాక్స్ సొసైటీ ) లో 83 లక్షలు అవకతవకలకు పాల్పడిన సొసైటీ అధ్యక్షుడు మేకా సత్యనారాయణ ను పోలీసులు అరెస్ట్ చేసారు .రైతులకు ప్రభుత్వం నుండి వచ్చిన రాయితీలను తప్పుడు లెక్కలు చూపి కాజేయడం తో పాటు ,సొసైటీ జరిగిన అవకతవకలు పై రైతులు ఇచ్చిన ఫిర్యాదు పై జిల్లా సొసైటీ అధికారులు ఎంక్వయిరీ చేసి సొసైటీ లో 83 లక్షలు అవక తవకలు జరిగిందని సొసైటీ అధ్యక్షుడు మీకెలా సత్యనారాయణ,సొసైటీ గుమస్తా కంచర్ల బాబ్జి ల పై కేసు నమోదు చేయమని పోలీసులకు డైరక్షన్ ఇవ్వడం తో పోలీసులు సొసైటీ అధ్యక్షుడు మేకా సత్యనారాయణ , గుమస్తా కంచర్ల బాబ్జి లను 420, 406,408,409,465,471,సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసారు . దీనిలో మరికొందరు డైరెక్టర్ల పాత్ర ఉందని విచారణ చేసి వారిని కూడా అరెస్ట్ చేస్తామని నరసాపురం రూరల్ ఎస్సై తెలిపారు రైతులకు రావలసిన రాయితీలు కాజేయడం తో పాటు తప్పుడు లెక్కలు చూపి సొసైటీ డబ్బును అనేక సంవత్సరాల నుండి కాజేస్తున్నారని అంతే కాక కుటుంబం లోని వారి పేరు మీద డిపాజిట్లు చూపి వాటికి అధిక వడ్డీలు లెక్కలు చూపించి రైతులకు రావలసిన లాభలను కూడా కాజేశారని రైతులు వాపోతున్నారు . దీనిమ్పి ఫిర్యాదు చేయడం తో జిల్లా సొసైటీ అధికారులు ఎంక్వయిరీ చేసి కేసు నమోదు చేసారని రైతులు తెలిపారు

## తాడిపత్రిలో భారీ వర్షం

అనంతపురం అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం, మండల వ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి రహదారులు, పలు కాలనీలు జలమయమయ్యాయి.. పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న పెద్ద వృక్షాలు నేలకొరిగాయి.. అంబేడ్కర్నగర్, మెయిన్ బజార్, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో వర్షపు నీరు మురుగు నీరుతో కలిసి రహదారులపై పారుతోంది. పురపాలిక సిబ్బంది మార్గబిలాలను శుభ్రం చేసి వర్షం నీరు నిల్వ లేకుండా చేస్తున్నారు.. తాడిపత్రి మండలంలోని యల్లనురు రోడ్డు వద్ద ఉన్న వంక ఉధృతంగా ప్రవహిస్తోంది. కడప రహదారిలో నూతనంగా నిర్మించిన 500 పడకల తాత్కాలిక కోవిడ్ ఆసుపత్రిని ఈ రోజు ప్రారంభించాల్సి ఉండగా ఆసుపత్రి అవరణం అంతా కూడా వర్షపు నీరు చేరింది.

## వందే భారత్ మిషన్ ప్రారంభం

విజయవాడ ప్రారంభమైన వందే భారత్ మిషన్ విదేశీ సర్వీసులతో విదేశీ ప్రయాణి కులు స్వదేశానికి చేరుకుంటున్నారు. విజయవాడ అంతర్జాతీయ విమానా శ్రయానికి మొదటి విడతలో సర్వీసుల ద్వారా 500 విమా?నాల వరకు రాష్ట్రా నికి చేరుకుంటున్నాయి.ఏప్రిల్ 3న నిలిచిపోయిన విదేశీ విమాన సర్వీసు లు పునప్రారంభం కావడంతో ఇతర దేశాలలో చిక్కుకున్న వారు తమ ప్రాం తాలకు చేరుకుంటున్నారు.మొదటి విడతలో సుమారు 500 విమానాల ద్వారా 55 వేల మంది ప్రయాణికులు రాష్ట్రానికి చేరుకున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం మినహా మిగతా రోజుల్లో విమాన ప్రయాణాలను అధికారులు కొనసా గేలా చర్యలు చేపట్టారు.గల్ఫ్ దేశాలైన మస్కట్, సింగపూర్, కువైట్ నుంచి నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుం దన్న తరుణంలో ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా అంతర్జాతీయ టెర్మినల్ భవనంలో కొవిడ్ నిబంధ నలు పాటించేలా ఏర్పాట్లు చేశారు.

## బేతంచెర్ల ఎస్సైగా పి శ్రీనివాసులు

బేతంచర్ల బేతంచర్ల ఎస్సైగా పి శ్రీనివాసులు శనివారం బాధ్యతలు చేపట్టారు ఈయన విఆర్ నుండి బేతంచెర్ల కు బదిలీపై వచ్చారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బి సురేష్ డోన్ రూరల్ స్టేషన్ కి బదిలీ అయ్యారు ఎస్ఐ పి శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని అసాంఘిక కార్యక్రమా ల కు పలుపడితే ఉక్కుపాదం మోపుతామని ఆయన అన్నారు అలాగే కరోన కర్ఫ్యూ కు మండల ప్రజలు సహకరించాలని కోరారు పై అధికారులు చెప్పే ఆదేశాలను పాటిస్తానని అని ఆయన తెలిపారు

# ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటుదాం

తిరుపతి జూన్ 05 తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని శనివారం ఉదయం కరకంబాడి రోడ్డు వద్ద ఉన్న గెస్ట్ లైన్ డేస్ హోటల్ సమీపంలో ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్డుకు ఇరువైపులా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ ఎత్తున 10 వేల మొక్కలు, చెట్టు నాటే కార్యక్రమకు శ్రీకారం చుట్టారు.ప్రజా ప్రతినిధులు, నగరపాలక కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు మరియు తిరుమల, తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటారు.టీటీడీ ఈవో జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగర పాలక ఆధ్వర్యంలో పదివేల చెట్లు ?? మొక్కలు నాటడానికి శ్రీకారం చుట్టాడం చాలా, చాలా మంచి కార్యక్రమం నిర్వహించడం మంచిదని, ఈ చెట్లు భావితరాలకు ఎంతో ఉపయోగం ఉంటుందని, ప్రతి ఒక్కరు ఒక చెట్లు నాటితే భవిష్యత్తు తరాల వారికి మంచి ఉపయోగం ఉంటుందని తెలియజేశారు.ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరపాలక కమిషనర్, మేయర్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం శ్రీకారం చుట్టడం శుభపరిణామం, స్వచ్ఛమైన గాలి, ఆక్సిజన్ లేకుండా పోయిందని, పచ్చదనానికి ఏర్పాటు చేసుకోవడానికి పెద్ద ఎత్తున దాదాపు 50 వేల మొక్కలు నాటుతున్నమని, ఇప్పుడు నాటుతున్న చెట్లు వ్యాపా, రాగి మంచి మంచి చెట్లు నాటుతున్నం, ఒక చెట్టు 100 సంవత్సరాలు ఉండేవిధంగా మంచి చెట్లు నాటుతున్నంఅని ఈ సందర్భంగా తెలియజేశారు.కమిషనర్ గిరీష మాట్లాడుతూ పచ్చదనం పెంపే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందని, తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని లక్ష చెట్టు నాటే విధానం గా ఏర్పాటు చేస్తామని నేడు 10,000 మొక్కలు నాటేందుకు నగరపాలక శ్రీకారం చుట్టారు జరిగిందని, నగరమంతా చెట్టు నాటే పక్రియ మెదలు పెట్టడం జరిగిందని, నగరంలో కాలుష్యం నియంత్రణ, నీడనిచ్చే చెట్లు ని ఏర్పాటు చేస్తున్నామని కొత్తగా ఏర్పాటు అయిన మాస్టర్ ప్లాన్ రోడ్లో రెండు వేల చెట్లు ?? మొక్కలు నాటడం జరిగింది అని అదేవిధంగా కొర్లగుంట డి.బి.ఆర్ హాస్పిటల్ రోడ్డులో ఇరువైపుల రెండు వేల చెట్లు, ఉపాధ్యాయ నగర్ రెండువేల చెట్లు, గోపాల్ హౌసింగ్ కాలనీ వద్ద రెండువేల చెట్లు మరియు జీవకోన, కరకంబాడి రోడ్డు, గొల్లవాని గుంట నుండి రేణిగుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.మేయర్ శిరీష, ఎంపీ గురుమూర్తి మరియు ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని, వాటిద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలియజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు మాస్టర్ ప్లాన్ రోడ్డు మరియు మధుర ప్రాంతాలలో చెట్లు నాటడం జరిగిందని పర్యావరణ విఘాతం కలిగించే అనేక మానవ తప్పిదాల లో కాలుష్యాన్ని కలిగించే వస్తువులు వాడకం ముఖ్యంగా ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రతి ఒక్కరికి ఇబ్బంది కలుగుతుందని అందులకు కు నగరంలో ప్లాస్టిక్ నిషేధించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకొని ఒక చెట్టు ఇంటి ముందర నాటాలని, చెట్టు పెంచడం వల్ల కాలుష్యాన్ని

### కాలుష్యాన్ని తగ్గిస్తాము
### డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి
### నగరపాలక ఆధ్వర్యంలో పదివేల చెట్లు

నియంత్రించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు ఒక చెట్టు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమల, తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి డా. జవహర్ రెడ్డి, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, నగర పాలక మేయర్ శిరీష, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ శ్రీనివాసులు రెడ్డి, నగరపాలక కమిషనర్ గిరీష, ఉప మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, నగరపాలక అదనపు కమిషన్ హరిత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, సూపర్డెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ వెంకట్ రామ్ రెడ్డి ,డి.ఈ. విజయ్ కుమార్ రెడ్డి, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుని జీవనం

### సమయ పాలనకు అద్దం పడుతుంది
### : డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ

తిరుమల జూన్ 05 ఆంజనేయస్వామివారి జీవన విధానం సమయ పాలనకు అద్దం పడుతుందని, నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడిచి కాలన్ని చక్కగా వినియోగించుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ ఉద్ఘాటించారు. తిరుమలలో హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం మధ్యాహ్నం 3 గంటలకు నాదనీరాజనం వేదికపై " నేటి యువతకు ఆదర్శం హనుమ " అనే అంశంపై ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపన్యసిస్తూ నేటి యువత సోమరితనం, మానసిక ఆందోళన, వ్యసనాల వలన కాలాన్ని వృథా చేయకుడదన్నారు. గతించిన జలాన్ని తిరిగి ఎలా పొందలేమో అదేవిధంగా ముగిసిన కాలాన్ని కూడా తిరిగి అందుకోలేమన్నారు. ఆంజనేయస్వామివారి జీవితంలో ధైర్యం, ఆలోచన శక్తి, వివేకం, సంయమనం ప్రధానంగా కనిపిస్తాయని, యువత ఈ లక్షణాలను పుణికి పుచ్చుకుంటే వారి అభివృద్ధికి ఆకాశమే హద్దుగా నిలుస్తుందని తెలిపారు. యువత మనస్సు, వాక్కు, కర్మలను నిరంతరం సమీక్షించుకోవాలన్నారు. హనుమంతుడు సుగ్రీవునకు మంత్రిగా, శ్రీరామచంద్రామూర్తికి దూతగా, సీతమ్మవారికి ఓదార్పు పలికాడన్నారు. అలాగే యుద్ధంలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన అదర్శవంతంగా నిలిచారన్నారు. యువత ఆంజనేయస్వామివారి నిష్కామ కర్మను, ఆరోగ్య కరమైన జీవన విధానాన్ని నిరంతరం అవలంబించాలన్నారు. తద్వారా యువత సాధించే విజయాలు లోకంలో ఆదర్శవంతంగా నిలుస్తాయని వివరించారు.

# మీ చర్మంలో ఈ మార్పులు ఉంటే మీకు ఖచ్చితంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది ..!



ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 42.5 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. ఈ సంఖ్య 2045 నాటికి 62.9 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. డయాబెటిస్ దీర్ఘకాలిక వ్యాధి, ఇది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శుభవార్త ఏమిటంటే మీరు సాధారణ జీవనశైలి మార్పులు మరియు సాధారణ మందులు వేసుకోవడం ద్వారా ఈ పరిస్థితిని నిర్వహించవచ్చు. ూనితిని అష్ట్రజీనిణవబ ్యష్ట్రజీబి అజీని ఎనిటతిఇజీబివ ఆతిజీఎవబివబ టైప్ 2 డయాబెటిస్ ఉన్న కొంతమంది జీవనశైలిలో మార్పులు చేయడం ద్వారా తమ పరిస్థితిని మార్చుకున్నారని పేర్కొన్నారు. డయాబెటిస్ మీ చర్మంతో సహా శరీరంలోని అనేక భాగాలను ప్రభావితం చేస్తుంది. మీ చర్మంలో కొన్ని మార్పులు వచ్చినప్పుడు అది డయాబెటిస్కు సంకేతం కావచ్చు. మీకు ఈ మార్పులు ఉంటే వెంటనే షుగర్ పరీక్ష చేయాలి. చర్మంపై పసుపు, ఎరుపు లేదా గోధుమ పాచెస్ చర్మంపై పసుపు, ఎరుపు లేదా గోధుమ పాచెస్ స్కిన్ కండిషన్ నెక్రోబయోసిస్ను లిపోయిడికా అంటారు మరియు మొటిమలా కనిపించే గట్టి బంప్గా ప్రారంభమవుతుంది. ఇది పెరిగేకొద్దీ ఈ గడ్డలు గట్టిగా మరియు వాపు చర్మం పాచెస్ అవుతాయి. పాచెస్ ఎరుపు, పసుపు లేదా గోధుమ రంగులో ఉండవచ్చు. పాచ్ చుట్టూ చర్మం మెరిసేలా కనిపిస్తుంది, మీరు రక్త నాళాలను చూడవచ్చు మరియు ఇది దురద మరియు నొప్పిని కలిగిస్తుంది. మీ చర్మంపై ఇలాంటి పాచెస్ కనిపిస్తే వెంటనే రక్త పరీక్ష చేయించుకోండి. వెల్వెట్ లాగా అనిపించే ముదురు చర్మం పాచెస్ వెల్వెట్ లాగా అనిపించే ముదురు చర్మం పాచెస్ మీ మెడపైన మృదువైన మరియు ముదురు చర్మ పరిస్థితులు ఉంటే అది ప్రమాదకరమైన సంకేతం. చంకలు, పండ్లు లేదా మరెక్కడా మీ రక్తంలో ఇన్సులిన్ ఎక్కువగా ఉందని ఇది సూచిస్తుంది. ఈ పాచెస్ ప్రిడియాబయాటిస్ యొక్క సంకేతం. ఈ పరిస్థితికి వైద్యం పేరు అకాంతోసిస్ నైగ్రికాన్స్. బోర్డర్లైన్ డయాబెటిస్ అంటే ఏమిటి? హెచ్చరిక సంకేతాలు, ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి మీరు తీసుకోవలసిన జాగ్రత్తలు బొబ్బలు బొబ్బలు ఇది చాలా సాధారణం కానప్పటికీ, కొన్ని సందర్భాల్లో, డయాబెటిస్ ఉన్నవారికి చర్మంపై బొబ్బలు కనిపిస్తాయి. మీరు పెద్ద పొక్కు లేదా చాలా బొబ్బలు కనుగొనవచ్చు. ఈ బొబ్బలు సాధారణంగా చేతులు, కాళ్ళు, కాళ్ళు మరియు ముంజేయిపై కనిపిస్తాయి మరియు తీవ్రమైన కాలిన తర్వాత కనిపించే బొబ్బలు లాగా కనిపిస్తాయి. కాలిన గాయాల వల్ల వచ్చే బొబ్బలు కాకుండా, ఇవి నొప్పిలేకుండా ఉంటాయి. గాయం నయం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది గాయం నయం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది అధిక రక్తంలో చక్కెర స్థాయిలు రక్త ప్రవాహం మరియు నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది. పేలవమైన రక్త ప్రవాహం మరియు దెబ్బతిన్న సిరలు మీ శరీరానికి గాయాలను నయం చేయడం కష్టతరం చేస్తుంది. ఇది కాళ్ళకు ప్రత్యేకంగా వర్తిస్తుంది. ఈ బహిరంగ గాయాలను డయాబెటిక్ అల్సర్ అంటారు. బహిరంగ పుండ్లు మరియు గాయాల కోసం మీ పాదాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి

### బాలీవుడ్ నటితో పెళ్లి.. అప్పుడే క్లారిటీ ఇచ్చిన టీమిండియా కోచ్

న్యూఢిల్లీ: భారత జట్టు హెడ్ కోచ్ రవిశాస్త్రి సోషల్మీడియాలో ఎప్పుడు ఏదో రకంగా నిలుస్తూనే ఉంటాడు. ఎందుకోగానీ రవిశాస్త్రి విషయంలో నెటిజన్లు ట్రోలింగ్కు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తుంటారు. తాజాగా రవిశాస్త్రి టీమిండియా హెడ్ కోచ్ స్థానంలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ కోసం ఇంగ్లండ్కు వెళ్లిన సందర్భంగా మరోసారి ఓ వార్త నెట్టింట వైరల్గా మారి హల్ చల్ చేస్తోంది. కాగా ఈ విషయంపై 2018 ఇంగ?లండ్ పర్యటనలోనే రవిశాస్త్రి క్లారిటీ ఇచ్చినప్పటికీ ప్రస్తుతం ఇది సోషల్మీడియాలో దర్శనమిస్తోంది.2016లో నిమ్రత్ కౌర్తో కలిసి జర్మన్ బ్రాండ్ ఆడీ కారు ఓపెనింగ్కు రవిశాస్త్రి వెళ్లారు. ఆ తర్వాత కొన్ని పార్టీలు, పలు కార్యక్రమాలల్లో నిమ్రత్తో కలిసి కనిపించాడు. ఇక ఏముంది నెట్టింట వీరిద్దరు పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు, త్వరలోనే పెళ్లాడబోతున్నాడని అప్పట్లో పుకార్లు ఓ రేంజ్లోనే వచ్చాయి. దీంతో రవి ముంబై టాబ్లాయిడ్కు ఈ వియంపై ఘటుగానే జవాబిచ్చాడు. 2018 ఇంగ్లండ్ పర్యటనకు ముందు మిడ్ డే దిన పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో... ఇదంతా పెంట వ్యవహారమని, ఇలాంటి వాటిని తన ముందు ప్రస్తావించవద్దని ఘాటుగా బదులిచ్చాడు.'ఏముంది చెప్పడానికి ఇదంతా పెంట యవ్వారం. పెంట అంటున్నానంటే మీరు అర్థం చేసుకోవాలని చెప్పుకొచ్చాడు.

# మోస్ట్ డిజైరబుల్ విమెన్ 2020: టాప్ లో శృతి.. రెండో స్థానానికి సమంత..!



టైమ్స్ ఆఫ్ ఇండియా నెట్ వర్క్ గ్రూప్ కు చెందిన cహైదరాబాద్ టైమ్స్c విభాగం ప్రతి ఏడాది మోస్ట్ డిజైరబుల్ మెన్ - మోస్ట్ డిజైరబుల్ విమెన్ జాబితాను విడుదల చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 2020 సంవత్సరానికి గాను 30 మంది ముద్దుగుమ్మలతో కూడిన cమోస్ట్ డిజైరబుల్ విమెన్c లిస్టును ప్రకటించింది. ఈ జాబితాలో చోటు సంపాదించిన టాప్-10 సెలబ్రిటీలెవరో చూద్దాం!హైదరాబాద్ టైమ్స్ cమోస్ట్ డిజైరబుల్ ఉమెన్c టైటిల్ ను నెం.1 ప్లేస్ సాధించిన గ్లామర్ హీరోయిన్ శృతిహాసన్ గెలుచుకొన్నారు. 2013లో తొలిసారి ఈ టైటిల్ ను గెలుచుకొన్న శృతి.. గతేడాది జాబితాలో చోటు దక్కించుకోలేకపోయింది. అయితే ఇప్పుడు ఏడేళ్ల తర్వాత ఈ ఘనత సాధించింది మోస్ట్ డిజైరబుల్ వుమన్ గా నిలిచింది. మూడు పదుల వయసులో కుర్ర హీరోయిన్లకు గట్టి పోటీనిచ్చి శృతి హాసన్ ఈ టైటిల్ ను సొంతం చేసుకోవడం విశేషం. తెలుగులో ఈ మధ్య సినిమాలు తగ్గించిన ఈ బ్యూటీ.. ఇటీవల cక్రాక్c cవకీల్ సాబ్c సినిమాలతో పలకరించింది.అక్కినేని సమంత cమోస్ట్ డిజైరబుల్ ఉమెన్ 2020c జాబితాలో రెండో స్థానంలో ఉంది. గతేడాది నెం.1 ప్లేస్ లో ఉండి టైటిల్ గెలుపొందిన సామ్.. ఈసారి ఒక స్థానం కిందికి వచ్చింది. చెన్నై టైమ్స్ cమోస్ట్ డిజైరబుల్ విమెన్ 2020c లో టాప్ లో నిలిచి టైటిల్ గెలుపొందడం విశేషం. పెళ్లి తర్వాత కూడా కెరీర్ ని పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకుంటూ వస్తున్న సమంత.. మరోసారి మోస్ట్ డిజైరబుల్ లిస్టులోకి వచ్చింది. cది ఫ్యామిలీ మ్యాన్ 2c వెబ్ సిరీస్ తో రాబోతున్న సామ్.. ప్రస్తుతం గుణశేఖర్ దర్శకత్వంలో cశాకుంతలంc అనే పాన్ ఇండియా మూవీ చేస్తోంది. ఈ రెండు ప్రాజెక్ట్స్ తో ఆమె పాన్ ఇండియా వైడ్ క్రేజ్ తెచ్చుకోగలదని చెప్పవచ్చు.గతేడాది 5వ స్థానంలో ఉన్న బుట్టబొమ్మ పూజాహెగ్డే.. ఈసారి మోస్ట్ డిజైరబుల్ విమెన్ జాబితాలో మూడో స్థానానికి ఎగబాకింది. తెలుగుతో పాటుగా హిందీ తమిళ ఇండస్ట్రీలలో సత్తా చాటుతున్న పుజా.. భారీ ఫాలోయింగ్ ఏర్పరచుకుందనడానికి ఇదొక నిదర్శనం. ప్రస్తుతం తెలుగులో cరాధే శ్యామ్c cమోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్c సినిమాల్లో నటిస్తున్న పూజా హెగ్డే.. బాలీవుడ్ లో పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోంది.స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మోస్ట్ డిజైరబుల్ విమెన్ 2020 జాబితాలో 4వ స్థానంలో నిలిచింది. గతేడాది 7వ ప్లేస్ లో ఉంది. తెలుగులో ఈ మధ్య పెద్దగా సినిమాలు చేయకున్నా అమ్మడి క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని మరోసారి రకుల్ నిరూపించింది. ఫిట్ గా సెక్సీ వైబ్స్ తో ఉండే రకుల్ కి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం తెలుగులో క్రిష్ జాగర్లమూడి - వైష్ణవ్ తేజ్ కాంబోలో రూపొందే సినిమాలో నటిస్తోంది రకుల్.లక్కీ బ్యూటీ రష్మిక మందన్నా హైదరాబాద్ టైమ్స్ cమోస్ట్ డిజైరబుల్ ఉమెన్ 2020c లిస్టులో 5వ స్థానంలో నిలిచింది. కన్నడ చిత్ర సీమ నుంచి వచ్చిన రష్మిక.. టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ లో ఒకరిగా కొనసాగుతోంది. ఈ క్రమంలో భారీ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకుని నేషనల్ క్రష్ గా నిలిచింది. ప్రస్తుతం cఆడాళ్లు మీకు జోహార్లుc సినిమాతో పాటుగా పాన్ ఇండియా స్థాయిలో రూపొందే cపుష్పc సినిమాలో నటిస్తోంది. అలానే బాలీవుడ్ లో అడుగుపెట్టి పలు క్రేజీ ఆఫర్స్ అందుకుంటోంది. ఇకపోతే రష్మిక cబెంగుళూరు టైమ్స్ cమోస్ట్ డిజైరబుల్ ఉమెన్ 2020c టైటిల్ గెలుపొందడం విశేషం.హైదరాబాద్ టైమ్స్ cమోస్ట్ డిజైరబుల్ విమెన్-2020c జాబితాలో అదితీ రావు హైదరి 6వ స్థానంలో నిలిచింది. అలానే తాన్యా హోప్ (7) - నిధి అగర్వాల్ (8) - కాజల్ అగర్వాల్ (9) - రాశీఖన్నా (10) - శ్రద్ధా శ్రీనాథ్ (11) - పాయల్ రాజ్ పుత్ (12) - ఆదా శర్మ (13) - ప్రగ్యా జైస్వాల్ (14) - పీవీ సింధు (15) - రాయ్ లక్ష్మీ (16) - తమన్నా భాటియా (17) - రెహా సుఖేజా (18) - మాళవిక శర్మ (19) - దివి (20) - రీతూ వర్మ (21) - నభా నటేష్ (22) - సాయి పల్లవి (23) - మిథాలీ రాజ్ (24) - రాజా కుమారి (25) - కీర్తి సురేష్ (26) - అనుపమ పరమేశ్వరన్ (27) - ప్రియాంక జవాల్కర్ (28) - ఈషా రెబ్బా (29) - నిఖాత్ జరీన్ (30) వంటి సెలబ్రిటీలు cమోస్ట్ డిజైరబుల్ విమెన్-2020c లిస్టులో ఉన్నారు.

# పచ్చీస్ సాంగ్: రాజ్యాలే మునిగేటి రంగుల జూదం

టాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు కోలీవుడ్ లో కూడా ఎంతో మందికి కాస్ట్యూమ్ డిజైనర్ గా వర్క్ చేసిన రామ్స్ హీరోగా ఇంట్రడ్యూస్ అవుతున్న సినిమా ccపచ్చీస్cc. ఇందులో శ్వేతావర్మ హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రానికి శ్రీకృష్ణ రమా సాయి దర్శకత్వం వహిస్తున్నారు. cకింగ్c అక్కినేని నాగార్జున ఆవిష్కరించిన ఫస్ట్ లుక్ - విజయ్ దేవరకొండ రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై ఆసక్తిని కలిగించాయి. ఈ క్రమంలో తాజాగా సినిమాలోని cజూదంc అనే సాంగ్ లిరికల్ వీడియోని యువ హీరో అడవి శేష్ విడుదల చేశారు.cముక్కల డెక్కుల్లో ఎక్కడి విడ్డూరం.. సోమరి సోదరుల సోకే ఈ జూదం.. రంగు కాగితాలే రంగులు మార్చే భాగోతం..c అంటూ సాగిన ఈ పాట పేకాట వంటి జూదాలకు బానిసలైన వారి గురించి తెలియజేస్తోంది. దీనికి స్మరన్ సాయి ట్యూన్ కంపోజ్ చేయడమే కాకుండా తనదైన శైలిలో ఆలపించారు. cరాజ్యాలే మునిగేటి రంగుల జూదం.. దర్జాగా దిగజారే రాజులు సైతంc అంటూ నిక్లేష్ సుంకోజి సాహిత్యం అందించారు. కార్తీక్ పరమర్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి.. రానా ప్రతాప్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.అవాసా చిత్రం మరియు రాస్తా ఫిలిమ్స్ పతాకాలపై కౌశిక్ కుమార్ కత్తూరి - రమా సాయి సంయుక్తంగా ccపచ్చీస్cc చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో జయ చంద్ర - రవి వర్మ - శుభలేఖ సుధాకర్ - దయానంద్ రెడ్డి - కేశవ్ దీపక్ తదితరులు నటించారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# సూర్య చేతుల మీదుగా డైలాగ్ కింగ్ (సన్ ఆఫ్ ఇండియా టీజర్..!




కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నటిస్తున్న తాజా చిత్రం ccసన్ ఆఫ్ ఇండియాcc. వాస్తవిక సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకొంటున్న ఈ సినిమాలో ఇదివరకెన్నడూ పోషించని అత్యంత పవర్ ఫుల్ రోల్ లో మోహన్ బాబు కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన టీజర్ ను జూన్ 4న రిలీజ్ చేయబోతున్నట్లు ఇది వరకే ప్రకటించారు. అయితే కోలీవుడ్ స్టార్ హీరో సూర్య చేతుల మీదుగా ఈ నెల 4న మధ్యాహ్నం గం.12.20 నిమిషాలకు cసన్ ఆఫ్ ఇండియాc టీజర్ విడుదల చేయబడుతున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది.సూర్య హీరోగా నటించిన cఆకాశం నీ హద్దురాc సినిమాలో మోహన్ బాబు కీలక పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా సమయంలో వీరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు డైలాగ్ కింగ్ నటిస్తున్న cసన్ ఆఫ్ ఇండియాc సినిమాకు సూర్య తనవంతు సపోర్ట్ ఇస్తున్నాడు. ఇకపోతే 30 ఏళ్ల కిందట జూన్ 4న మోహన్ బాబు నటించిన 'అసెంబ్లీ రౌడీవ సినిమా విడుదలై ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ ప్రత్యేకత వల్లే 'సన్ ఆఫ్ ఇండియావ టీజర్ ని అదే డేట్ కి రిలీజ్ చేయాలని మేకర్స్ నిర్ణయించినట్టు తెలుస్తోంది.కాగా ccసన్ ఆఫ్ ఇండియాcc చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ మరియు శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ బ్యానర్స్ పై మంచు విష్ణు నిర్మిస్తున్నాడు. రచయిత డైమండ్ రత్నబాబు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. మోహన్ బాబు (స్క్రీన్ ప్లే సమకూరుస్తున్నారు. మేస్ట్రో ఇళయరాజా సంగీత స్వరాలు సమకూరుస్తున్నారు. సర్వేష్ మురారి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఇందులో మోహన్ బాబుకు స్టైలిస్ట్ గా ఆయన కోడలు విరానికా మంచు వర్క్ చేస్తున్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190